ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఏప్రిల్ 24, 2011

ENTERED

దివాళా రాజ్యం
వెడ్డింగ్ వైభోగం

హ్యాపీ బర్త్‌డే

(2011 ఏప్రిల్ 24 నుంచి 2011 ఏప్రిల్ 30 వరకు)

సి హెచ్. కృష్ణచైతన్య
8సం॥, ఏప్రిల్-24
విద్యుల్లత-లక్ష్మీనారాయణ
హుజూరాబాద్-కరీంనగర్

నరయు
ఏప్రిల్-24
మాధురి-గోపి
జగ్గయ్యపేట-కృష్ణా

సాత్విక్ పట్నాయక్
ఏప్రిల్
రవిమోహన్-ధనశ్రీ
విజయనగరం

సి హెచ్. విఖ్యాత్‌రాయల్
2సం॥, ఏప్రిల్-28
శ్రీదేవి-శ్రీధర్
ధర్మవరం-అనంతపురం

ఎన్. మహాలక్ష్మి
ఏప్రిల్-24
ఆదిలక్ష్మి-పైడిరాజు
ధవళేశ్వరం-రాజమండ్రి

సాయి విజయ్
ఏప్రిల్-26
శ్రీలత-శ్రీనివాసరావు
పరిటాలవారిపాలెం

కె. అరుణకుమారి
ఏప్రిల్
రాణెమ్మ-రాజయ్య
మార్కాపురం-ప్రకాశం

ఆర్. రాఘవేంద్ర
ఏప్రిల్-26
వసంత-భీమేష్
కోటపాడు-విశాఖ

బి. సామ్రాట్
ఏప్రిల్
లలిత-వెంకటేశ్వరరావు
లెనిన్‌నగర్-ఖమ్మం

సాత్విక్
ఏప్రిల్
సరిత-నరేష్
హాలియా-నల్లగొండ

కె. విక్రాంత్‌రెడ్డి
ఏప్రిల్
సుధారాణి-శివారెడ్డి
ఎర్రుపాలెం-ఖమ్మం

మనలో మాట

విష సంస్కృతి.. పరిష్కృతి...



'ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు ఆనందంగా నర్తిస్తారు...' అని కొన్ని వందల ఏళ్ల కిందటి శ్లోకం. శ్లోకం శ్లోకమే మహిళల శోకం శోకమే. అన్నివైపులా ఆమెపై అణచివేతే కొనసాగుతోంది. జనాభాలో మహిళల శాతం తగ్గిపోతోంది. చిన్నపిల్లల్లో ఈ తేడా మరింత ఎక్కువగా వుంది. జనాభాలో వేయిమంది మగవారుంటే 940 మంది స్త్రీలున్నారు. పిల్లల్లో ఈ తేడా వేయికి 914. భ్రూణహత్యల పర్యవసానమిది. శిశుహత్యలూ అక్కడక్కడయినా వుంటున్నాయి. పేగు తెంచుకొని బతికి బట్ట కట్టాక కూడా మహిళలకు భద్రత లేదు. పూజల మాట దేవుడెరుగు. పట్టపగలు... నట్టనడివీధిన... మగ దౌష్ట్యానికీ, దౌర్జన్యానికీ మహిళ విలవిల్లాడుతోంది! దేశంలో స్త్రీలపై సగటున క్షణానికొక అరాచకం... అరగంటకొక అత్యాచారం..! ఇక్కడ స్త్రీలకు ఎలాంటి గౌరవం అందుతుందో, ఎలాంటి భద్రత వుందో ఈ గణాంకాలే సాక్ష్యం...

'స్త్రీ అర్ధరాత్రి ఒంటరిగా, నిర్భయంగా సంచరించగలిగినప్పడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు..' అన్నాడు గాంధీ. ఆ మాట ప్రకారం చూస్తే... మనకింకా స్వాతంత్ర్యం రానట్టే లెక్క! రాక్షస వాంఛతో వేధింపులూ వెకిలి చేష్టలూ, బెదిరింపులూ బలవంతాలూ, అత్యాచారాలూ హత్యలూ నిరంతరం సాగుతూనే ఉన్నాయి. ఆడది కనుక కిక్కురుమనకుండా పడివుండాలనే అహంభావం పుష్కలం.

స్త్రీని 'ఆస్తి'గా భావించే భూస్వామ్య లక్షణాన్ని ఆధునిక మార్కెట్టు వ్యవస్థ మరింత విస్తృతం చేసింది. స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి ఆదర్శ సూత్రాలను వల్లిస్తూనే- స్త్రీని 'సరుకు'గా మార్చేసింది! సినిమాలూ, వాణిజ్య కార్యక్రమాలూ అన్నీ వాటి చుట్టే. ర్యాంప్ వాకులూ, పిల్లి నడకలూ ఇప్పుడు ఉల్లాసినుల వికృత నృత్యాలు. ఫ్యూడల్ భావజాలం, కార్పొరేట్ విష సంస్కృతీ మిళితమై... విచ్చలవిడి ప్రవర్తనకు ఆజ్యం పోస్తున్నాయి. వీటి మూలాలను తెగ్గొట్టే విశాల దృక్పథం, విష సంస్కృతికి పగ్గం వేసే మార్గం ఇప్పుడు ఎంతైనా అవసరం. ఎక్కడ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వెల్లివిరుస్తాయో, ఎక్కడ స్త్రీపురుష సమానత్వం పరిమళిస్తుందో అక్కడిదాకా దేశాన్ని నడిపించడం మనందరి బాధ్యత. ★

ఈ సంచికలో....

టపా	...	2
తెలుసుకుందామా	...	4
ఈ పేజ్	...	5
కవిత్వమ్	...	6
నవ్వుల్ పువ్వుల్	...	7
చిన్నకథ	...	10
కొత్త పుస్తకాలు	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
రుచి	...	21
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

సినిమా కబుర్లు ... 8

యువతరం మనసుకు పట్టేలా పాటలు రాయాలి

కథ... 18

మన్నెంలో...

వికాసం ... 20

సంతోషంగా జీవించడం ఎలా?



ఎప్పుడెప్పుడు చదువుదామా...

మహ్మద్ హసన్ షరీఫ్ అందించిన 'కప్పుకు పది కారణాలు' క్రికెట్ దిగ్విజయాన్ని మరోసారి మా కళ్లముందు కదలాడేలా చేసింది. 'వికాసం' అందించిన 'సుఖనిద్రకు మార్గాలు' చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. 'చీమల చట్నీ' ద్వారా ఆదివాసుల జీవన విధానం తెలుసుకుని ఆశ్చర్యపోయాం. 'దప్పిక తీరే దారేది' లో చెప్పినట్లు అందరూ మూగజీవాల కోసం చిన్నగిన్నెలో నీళ్ల పోసి బయట పెట్టాల్సిందే. కవితలన్నీ భావగర్భితంగా ఉన్నాయి. రెంటాల జూనియర్ అందించిన స్వర్గీయ నూతన్ ప్రసాద్ జ్ఞాపకాలలో తేలియాడాం. కొత్త పుస్తకాలు శీర్షిక చదివాక 'ఓ కమ్యూనిస్టు జ్ఞాపకాలు, ఆంధ్రప్రదేశ్ ప్రజాప్రతినిధులు' పుస్తకాలు ఎప్పుడెప్పుడు చదువుదామా అనిపిస్తోంది. 'చూద్దామా' లో చెప్పినట్లు పల్లెలను ఇలా చూసి తరించవలసిందేనేమో! 'మనలో మాట'లో లాగా కరెంటు కష్టాలు అప్పుడే ప్రారంభమయ్యాయనిపిస్తోంది. దీనికి తోడు ఛార్జీలమోత అదనపు భారం.

నేమాన సుభాష్‌చంద్రబోస్,
శ్రీకాకుళం.

చీమల చట్నీనా?!

ప్రపంచ కప్పు గెలిచిన విజయం కన్నా పాకిస్తాన్‌ని ఓడించడంలోనే మెజారిటీ భారతీయులు హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడవు. అలా జరుగుతుందనుకుంటే అది భ్రమే అవుతుంది. ఈ విజయంలో ధోని, సెహ్వాగ్‌ల కీలక పాత్ర గర్వించదగినది. సచిన్ వైభవాన్ని కించపరచడం మంచిదికాదు. 'తెల్సా' చదివాక ఇన్ని చట్నీలు కాక చీమల చట్నీ కూడానా అనిపిస్తోంది. చుక్కల గువ్వ వివరాలు బాగున్నాయి.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

వృద్ధాప్యంతో అవస్థలెన్నో

ఈ వారం కవర్ స్టోరీలో వచ్చిన వరల్డ్ కప్పు విశేషాలు ఆకట్టుకున్నాయి. శివపార్వతుల పేర బలవుతున్న వారి జీవితాల గురించి చదువుతుంటే గుండెల్లో కలిచివేసినట్లయింది. కవితలు చాలా బాగున్నాయి. 'పల్లెకు పోదాం' ద్వారా పల్లెటూళ్లను వర్ణించారు. కానీ ఈ రోజుల్లో అవి కూడా పట్నం పోకడలే పోతున్నాయి. సర్వేశ్వర శర్మ గారి 'మీరు - మీ నిద్ర' వ్యాసం బాగుంది. గుణపాఠం కథ, 'తెల్సా'లో ప్రస్తావించిన అంశాలు ఆకట్టుకున్నాయి. 'బాల నేస్తాలు'లో పిల్లలకు ఉపయోగపడే విషయాలెన్నో ఉంటున్నాయి. 'నువ్వు ఇక్కడకు రావద్దు' కథ వృద్ధాప్యంలోని అవస్థలను, 'దప్పిక తీరే దారేది' మూగ జీవాల దాహార్తిని తెలియజేస్తున్నాయి.

పి. విజయలక్ష్మి, కాకినాడ.

సుందర స్వప్నం సాకారమాయెనే...

ఈ వారం కవర్‌స్టోరీ బాగుంది. క్రీడా ప్రపంచంలో మూడు రంగుల జాతీయ పతాకం రెపరెపలాడింది. భారతీయుడు గర్వపడేరీతిలో క్రికెట్‌లో 2011 వరల్డ్ కప్పు మనదేశం సొంతమైంది. ఇది నిజమైన అఖండ విజయం. చరిత్ర తిరగరాసిన మన టీమ్ ఇండియా జట్టుకు జయహో. కీలక దశలో ప్రత్యర్థులపై విజయం సాధించి 1983 రోజులను మరలా గుర్తుతెచ్చింది. 28 సంవత్సరాల సుందర స్వప్నాన్ని ధోని సేన నిజం

చేసింది. 121 కోట్ల మంది భారతీయులకు ఇది పండుగరోజు. కృషి, పట్టుదల, దీక్ష ఉంటే సాధించలేనిది లేదని నిరూపించారు మన ఆటగాళ్లు.

డి.వై. అనుమంచి రెడ్డి,
గణపవరం.

మూఢనమ్మకాలే కారణం

జోగిని, బసివి... ఇలా రకరకాల పేర్లతో రాష్ట్రంలో వేలాదిమంది దారిద్ర్యం అనుభవిస్తున్నారు. ఈ పద్ధతిని నిషేధిస్తూ చట్టం వచ్చినా ప్రయోజనమేదీ!. మూఢనమ్మకాలు, దారిద్ర్యం, కానరాని రాజకీయ చిత్తశుద్ధి ఈ పరిస్థితికి కారణాలు. నమ్మకాల జోలికి వెళ్లాలంటే అందరికీ భయమే. దేవుని పేరుతో ఆటవిక పద్ధతులు సాగిస్తున్నారు.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

జీవన దృశ్యం



SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:

0-9789099589

హలో: లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

కోర్సు ఫీజు రూ.1,000/-లు. పై టెలిఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసును SMS ద్వారా పంపండి. ఒక వారంలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1,000/-లు చెల్లించి కోర్సు పొందవచ్చును. మీకు ఏమైనా సందేహాలు ఉంటే పై నెంబరుకు ఫోన్‌చేసి తెలుగులోనే మాట్లాడవచ్చు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE™

AWARD WINNER

New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:** 9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:** 228800, **Cell:** 9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:** 232502. **Cell:** 98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:** 93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:** 99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:** 93904 95239 ,99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:** 93473 53709,92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.

వైవిధ్య భరితం వారి జీవితం...



మనలో చాలా మందికి తెలిసిన డే బర్త్‌డే. కొందరికి మాత్రమే తెలిసిన డే మ్యారేజ్ డే. అతి తక్కువమందికి తెలిసిన డే షష్టిపూర్తి. ఇవి కాకుండా వారంలో వచ్చే ఇంగ్లీషు రోజులు మరో ఏడు 'డే'లు. మొత్తం కలిసి పది 'డే'లు. నిన్నా మొన్నటి వరకు అందరికీ తెలిసింది అంతవరకే. కానీ ఈమధ్య కాలాన్ని గమనిస్తే 'డే'ల విప్లవం వచ్చినట్లుగా అనిపిస్తోంది. మదర్స్ డే, ఫాదర్స్ డే, చిల్డ్రన్స్ డే, ఉమెన్స్ డే, లవర్స్ డే, లాఫింగ్ డే, లాయర్స్ డే, ఇంజనీర్స్ డే, డాక్టర్స్ డే, టైలర్స్ డే, కార్పెంటర్స్ డే... ఒకటేమిటి? కుప్పలు తెప్పలుగా బోలెడన్ని డేలు వచ్చిపడ్డాయి. మంచికో, చెడుకో... అంతవరకు బాగానే ఉంది. కానీ అతి సాధారణ 'డే'కు కూడా అసాధారణ ప్రచారం జరగడం విడ్డూరమైతే, అత్యంత ముఖ్యమైన 'డే' గురించి ఒక్కరూ తలచుకోకపోవడం, తెలుసుకోకపోవడం విచారకరం. అలా మరుగున పడిపోయిన మహోన్నత 'డే' "వరల్డ్ వెటర్నరీ డే"

- అదే ప్రపంచ పశువైద్య దినోత్సవం.

ప్రపంచంలోని పశువైద్య వృత్తి నిపుణులు, శాస్త్రవేత్తల ప్రతినిధిగా "వరల్డ్ వెటర్నరీ అసోసియేషన్" 1863వ సంవత్సరంలో ఏర్పడింది. ప్రపంచ పశువైద్య సంఘం అధ్యక్షుడు డా॥ జిమ్ ఎడ్వర్డ్ వరల్డ్ వెటర్నరీ డే ను ప్రారంభించారు. 2001వ సంవత్సరం నుండి ప్రతి ఏడాది ఏప్రిల్ నెలలో వచ్చే చివరి శనివారాన్ని "ప్రపంచ పశువైద్య దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీ. ఆ క్రమంలో ఈ నెల 30వ తేదీని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకోబోతున్నాం. పశు వైద్య నిపుణులు అందించిన సేవలను సింహావలోకనం చేసుకుంటూ, సమాజ సేవలో పునరంకితం అయ్యేందుకు ఈరోజు ఎంతగానో తోడ్పడుతోంది.

రుతువులు, కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల, వ్యాధికారక సూక్ష్మజీవుల వలన జీవ గణాలకు అనేక వ్యాధులు సోకుతుంటాయి. వీటిపై నిరంతరం పోరాటం సాగించేందుకు పశువైద్య నిపుణులను సమాయత్త పరచడానికి, అదే సమయంలో మానవ సంక్షేమం కోసం పశువైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు నిర్వహిస్తున్న వైవిధ్యభరిత, విలక్షణ, పరిపూర్ణ పాత్రను జన బాహుళ్యానికి తెలియజెప్పే నేపథ్యంలో, ఈ ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

పశువైద్య వృత్తి ఒక ప్రత్యేకమైన వృత్తి. సవాళ్లతో కూడుకున్న వృత్తి. ఎందుకంటే, అనారోగ్యంతో వైద్యశాలకు వచ్చే మూగజీవాలు (పశువులు, జంతువులు) బాధను, భావాలను వ్యక్తపరచలేవు. వాటి యజమానులు కూడా జంతువుల అవస్థను, వివరాలను పశువైద్యులకు పూర్తిగా అందించలేరు. మరోవైపు వ్యాధి నిర్ధారణకు సంబంధించి, మనుషుల వైద్యశాలలో ఉండేటన్ని పరికరాలు కానీ, సౌకర్యాలు కానీ పశువైద్యశాలలో ఉండవు. ఇలాంటి ప్రతికూల పరిస్థితితో వ్యాధిని అర్థం చేసుకుని, రైతు ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా, సత్వర చికిత్సను అందించవలసిన క్లిష్టతరమైన బాధ్యత పశువైద్యులది. ఇలాంటి పరిస్థితిలో పశువైద్యులు ఒక్కోసారి తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కావడం, తగిన ఫలితాలు రాకపోతే నిరాదరణకు లోనుకావడం సర్వ సాధారణం. అయినా చెక్కు చెదరని ఆత్మ విశ్వాసంతో వృత్తిని నిర్వహించేవారే పశువైద్యులు. వ్యాధి నిర్ధారణా పద్ధతులు, శాస్త్రీయ వైద్యం, నూతన పరిస్థితులపై సమగ్ర అవగాహన, ఎప్పటికప్పుడు నైపుణ్యాన్ని పెంచుకోవడం, వృత్తిపట్ల నిబద్ధత, బాధ్యత, ఆత్మవిశ్వాసం వంటి విషయాల్లో పశువైద్యులను, శాస్త్రవేత్తలను అప్రమత్తం చేయడం "ప్రపంచ పశువైద్య దినోత్సవం" ఉద్దేశ్యం.

సాధారణంగా చాలా ఉద్యోగాలకు పనిగంటలు ఉదయం 10 గంటలకు ప్రారంభమై, సాయంత్రం నాలుగు, ఐదు గంటలకు ముగిసిపోతాయి. కానీ పశు వైద్యుల పరిస్థితి అలా కాదు. ఉదయం 8 గంటలకే వైద్య శాలలో హాజరు కావాలి. ఫలానా సమయానికి పని గంటలు ముగిసిపోవడం అంటూ ఉండదు. అత్యవసరంగా వైద్యం అందించవలసి వస్తే అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారు జాము అనే తేడా లేకుండా, ఏ సమయంలో అయినా వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలి. అంతే కాదు, పశువులు కదలలేని పరిస్థితిలో ఉంటే, దూరాభారాలను లెక్క చేయకుండా, రైతు ఇంటికి వెళ్లి మరీ వైద్యం అందిస్తారు పశువైద్యులు. పండుగ రోజుల్లో కూడా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. ఆదివారాల్లో సైతం తమ పశువులకు ప్రమాదంగా ఉందని రైతులు ఫోన్ చేస్తే విధులకు హాజరయ్యే సంఘటనలు కోకొల్లలు.

పశువైద్యులంటే అర్థం కేవలం వైద్య చికిత్సలు చేసేవారు మాత్రమే కాదు. కొత్త సవాళ్లకు ఎదురీది, నూతన ఆలోచనలతో మానవాళి అవసరాలను పరిపూర్ణంచేసే క్రమంలో మానవ ఆరోగ్యం, సాంక్రమిక వ్యాధుల నివారణ, ఆహార భద్రత, సురక్షిత ఆహారం, పర్యావరణ సమతుల్యం, జన్యు పరిరక్షణ, మానవ సౌభాగ్యం, సంతులనాత్మక పశువుల అభివృద్ధి, గ్రామీణ ఉపాధి, బయోటెక్నాలజీ వినియోగం, వ్యాధి నిరోధక టీకాలు, హార్మోన్ల తయారీ, సిబ్బందిని బలోపేతం చేసే శిక్షకులు (ట్రైనర్లు) వంటి వైవిధ్య భరితమైన బాధ్యతలు, కర్తవ్యాలతో నిరంతరం ముందుకు సాగుతున్నారు పశువైద్యులు.

"ప్రపంచ పశువైద్య దినోత్సవం" సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో, క్షేత్ర స్థాయిలో పశువైద్య శిబిరాలు, సీనియర్ రిటైర్డ్ వెటర్నేరియన్లకు సన్మాన కార్యక్రమాలు, సెమినార్లు, విద్యార్థులకు క్రీడలు, సాహిత్య సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తారు. గ్రామీణ ప్రాంతంలో పశు కామందుల ఆర్థిక పురోగాభివృద్ధిలో, గ్రామీణ వికాసంలో అవిశ్రాంత పోరాటం కొనసాగిస్తూ, సమాజ సేవలో పునరంకితం అయ్యే దిశలో, ఆంధ్ర ప్రదేశ్ పశు వైద్య నిపుణులు, శాస్త్రవేత్తలు నేడు ప్రతిన తీసుకోవడం ముదావహం.

రైతు దేశానికి వెన్నెముక అయితే, ఆ రైతుకు వెన్నెముక పశువైద్యులు. పాడి రైతులకు, గొర్రెల యజమానులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తారు. అటు ప్రభాత్వానికి, ఇటు లబ్దిదారులకు వారధిగా, క్రియాశీలక పాత్ర వహిస్తున్న పశువైద్యులు నిజంగా రైతు బాంధవులు. అలా వారి సేవలు కేవలం రైతులకే పరిమితం కాదు. పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తిలో పాలు పంచుకోవడం ద్వారా సకల మానవాళికి పౌష్టిక ఆహారాన్ని, ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని అందించడంలో కూడా పశువైద్యులు కీలక భూమిక వహిస్తున్నారు. ఏదో ఒక రూపంలో పాలను వాడకుండా ఒక్కరోజైనా గడపడం సాధ్యమేనా? గుడ్లు, మాంసం, పాల ఉత్పత్తులు లేని విందు వినోదాలు వుంటాయా? మాంసం పాలు, గుడ్లు తింటున్న ప్రతి ఒక్కరూ పశువైద్యుల సేవలు పొందుతున్నట్లే. అంటే అర్థం పశువైద్యులు ఏ కొందరికో చెందినవారు కాదు. వారు అందరివారు. మరి అలాంటి వారికి ఈ 'ప్రపంచ పశుదినోత్సవం' సందర్భంగా శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం సముచితమే కదా.

-డా॥ ఎం. కోటేశ్వరరావు,

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, కరీంనగర్.

రాబోయే రోజుల్లో సమాచార సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పెంచడంలో 'క్లౌడ్ కంప్యూటింగ్' కీలక పాత్ర వహించనుంది. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ల వినియోగంలో సంస్థల ఖర్చు తగ్గించే ఈ పరిజ్ఞానంపై సర్వత్రా ఆసక్తి పెరుగుతోంది. డేటా సంస్థలు అధిక మొత్తాలు వెచ్చించి, ప్రత్యేక సర్వర్ ఏర్పాటు చేసుకోవలసిన అవసరం లేకుండానే తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ పద్ధతి ఉపయోగపడుతుంది. ఐటీ రంగంలో ప్రముఖ స్థానంలో ఉన్న మన దేశంలో 3జీ, వైర్‌లెస్ బ్రాడ్‌బ్యాండ్ సదుపాయాలు మరింత విస్తృతమవుతున్నందున నెట్ వినియోగం రాబోయే 3-6 సంవత్సరాల్లో రెండు, మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. క్లౌడ్ కంప్యూటింగ్ విస్తృతికి ఇది మరింత దోహదపడనుంది.

కీలకం కానున్న క్లౌడ్ కంప్యూటింగ్!



'క్లౌడ్ కంప్యూటింగ్'తో డేటా మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే భద్రం చేసుకుని ఎక్కడైనా వాడుకోవచ్చు. ప్రస్తుతం మనం వాడుతున్న హార్డ్‌డిస్క్‌లు, పోర్టబుల్ స్టోరేజ్ పరికరాలు చరిత్రగా మిగిలి పోనున్నాయి. భవిష్యత్ మొత్తం క్లౌడ్ కంప్యూటింగ్‌దేనని, ప్రపంచవ్యాప్తంగా 2015నాటికి క్లౌడ్ కంప్యూటింగ్ 45.4 బిలియన్ డాలర్లను ఆర్జించవచ్చని నిపుణుల అంచనా.

క్లౌడ్ కంప్యూటింగ్ అంటే?

'క్లౌడ్' అనే పదాన్ని సాధారణంగా ఇంటర్నెట్‌ను సూచించటానికి వాడతారు. ఇలా ఇంటర్నెట్ నుండి కంప్యుటేషన్ శక్తిని వాడుకోవటం వలన దీనికి ఈ పేరు పెట్టారు. అంటే- ఇంటర్నెట్ ద్వారా అవసరమైనప్పుడు....కావాల్సిన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించుకుంటూ వివిధ సంస్థలు తమ వనరుల్ని పంచుకోవడానికి వుపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని క్లౌడ్ కంప్యూటింగ్‌గా పరిగణిస్తారు. దీనిని గత శతాబ్దంలోనే ప్రవేశపెట్టినప్పటికీ, పెద్దగా గుర్తింపుకు నోచుకోలేదు. కానీ ఇప్పుడిప్పుడే పెద్దపెద్ద కంపెనీలు దీని విశిష్టతను గ్రహించి వాడటం మొదలు పెడుతున్నాయి. ఇందులో 3 రకాల ఉపయోగాలున్నాయి. 1. సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్. 2. హార్డ్‌వేర్ యాజ్ ఎ సర్వీస్. 3. డేటాబేస్ యాజ్ ఎ సర్వీస్.

సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్

మనం వాడే సాఫ్ట్‌వేర్లు చాలా వరకు కొనవలసివుంటుంది. ఇక చిన్నా పెద్ద కంపెనీల విషయానికొస్తే వీటి కోసం కొన్ని కోట్ల ఖర్చు పెట్టవలసి వుంటుంది. మనం మాట్లాడుతున్న క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ఇంటర్నెట్‌లో సాఫ్ట్‌వేర్‌ను వుంచి, దానిని వాడిన వారికి గంటకు ఇంత అని బిల్లు వేయటం ద్వారా ఇది ఇరు వర్గాలకు లాభదాయకమవుతుంది. దీనికి ఉదాహరణ మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సాఫ్ట్‌వేర్లను చెప్పవచ్చు. వీటికి ప్రత్యామ్నాయంగా ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్లు వాడవచ్చు. కానీ కొన్ని అవసరాల్లో ప్రొప్రైటరీ సాఫ్ట్‌వేర్లదే పైచేయి కావచ్చు. అటువంటప్పుడు ఆ సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయాలంటే అధిక మొత్తాన్ని వెచ్చించాల్సి వుంటుంది. ఆ సాఫ్ట్‌వర్‌ను కొనుగోలు చేయకుండానే ఈ క్లౌడ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ద్వారా అవసరమైన సమయం వరకు మాత్రమే ఉపయోగించుకుని అందుకు తగిన మొత్తాన్ని చెల్లిస్తాం. ఇంకా విపులంగా చెప్పాలంటే మనం ఇంట్లో బల్బు స్విచ్ వేసినప్పుడు మాత్రమే మీటర్ తిరుగుతుంది. స్విచ్ ఆపినప్పుడు మీటర్ తిరగదు. మనం ఒక బల్బుకు ఎంత విద్యుత్‌ను వాడుతున్నామో అంతవరకు మాత్రమే డబ్బు చెల్లిస్తాం. వాడనప్పుడు డబ్బు కట్టనవసరం లేదు. ఇది కూడా అంతే.

హార్డ్‌వేర్ యాజ్ ఎ సర్వీస్

ఒకవేళ మన వెబ్‌సైట్‌ను పగటి వేళల్లో ఎక్కువగా రాత్రివేళల్లో తక్కువగా వాడుతున్నటైతే మనకు రాత్రి వేళల్లో ఎక్కువ సర్వర్లు అవసరం ఉండవు. కానీ మనం వాటిని కొన్నాం కాబట్టి అవి మన ఆఫీస్‌లో ఉంటాయి. కొద్ది రోజుల తరువాత మన దగ్గర ఉన్న వాటి కన్నా మంచి సర్వర్లు మార్కెట్లోకి వస్తే మనం అవసరాన్ని బట్టి వాటిని కొని వీటిని పక్కన పడేయాల్సి వుంటుంది. కానీ క్లౌడ్ కంప్యూటింగ్ 'హార్డ్‌వేర్ యాజ్ ఎ సర్వీస్' మహత్యంతో కావలసినప్పుడు ఇంటర్నెట్ నుండి కావలసినంత కంప్యుటేషన్ శక్తిని పొందవచ్చు, అవసరం లేదనుకుంటే తిరిగి అప్పజెప్పవచ్చు. కొత్త టెక్నాలజీ అందుబాటులో వున్నా పాత టెక్నాలజీతోనే సరిపెట్టుకోవాల్సిన అవసరం వుండదు.

డేటాబేస్ యాజ్ ఎ సర్వీస్

ఏదైనా పనిమీద వేరే ఊరికి వెళ్ళినప్పుడు ఒకరోజో రెండు రోజులో వుండానిని హోటల్ రూమ్ కొనకుండా రెంట్ మాత్రమే కట్టి వస్తామో, అలాగే అవసరమైనంత డిస్క్ స్పేస్‌ను అవసరమైనప్పుడు మాత్రమే వాడవచ్చు. వాడిన దానికి మాత్రమే రెంట్ కడితే చాలు.

నష్టాలు

- మనం భద్రపరచుకున్న డేటా సులభంగా ఇతరులకు చేరే అవకాశం వుంది. గోప్యత వుండదు.
- కొద్దిమంది మోనోపలి సంస్థల చేతుల్లో చిక్కుకునే అవకాశం వుంది.
- అది హార్డ్‌వేర్ అయినా, సాఫ్ట్‌వేర్ అయినా దానిపై వినియోగదారునికి హక్కు వుండదు.

ప్రత్యామ్నాయం

- ఫ్రీ సాఫ్ట్‌వేర్స్, ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్స్‌ను ప్రోత్సహించడంతోపాటు వాటిని విరివిగా ఉపయోగించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు.

-కె.ఎక్స్.రాజు

కూలుతున్న పీఠాలు

ఎరుపెక్కిన ఎడారి ఓడ
హారం హారో హార హారని
మరో ప్రపంచం నినదిస్తుంటే
అప్పటి దాకా
గొంతులు తుంచిన
పాషాణపు ఖడ్గపు
అంచులు
శిరమొంచి సలాం
చేస్తున్నాయి
ఎండిన ఎడారి
బతుకులు
ఇసుక తుఫానులై
తరుముతుంటే
అరబ్ నేలపై
లిఖించబడిన
రాచరికపు నెత్తుటి
చరితలు
దుమ్ముకొట్టుకుపోతున్నాయి
చీకటి గర్భం చీల్చుకుని
వేల వేల విప్లవ సూరీళ్లు
ప్రచండ నిప్పులై ప్రభవిస్తుంటే
భీతిల్లిన నియంతల పీఠాలు
బీటలు వారి కూలుతున్నాయి.



- పెద్దిపాగ పున్నారావు

గల్ఫ్ గోడు చూడు



నా కొడుకు పోయిండు
గల్ఫ్ ఉద్యోగంకు
చేసిన అప్పులు తీరు
ఆడపిల్ల పెళ్లి జరుగు
పిల్లలు సదువులు పెరుగు
నా బాధలు తీరతయి
అనుకొంటిని ఇన్నాళ్లు

వేల కొలది అప్పజేస్తి
యీసాలు తీసింద్రు
దళారు ఇచ్చినవే
దొంగ యీసాలని జెప్పి
జైలు పాలైనాడట కొడుకు
యెదవ పనులకప్పగించి
కోడలు బతుకేమో
బద్దలైనాదట

కూలి లేక కూడు లేక
ఇల్లుచేరు దారిలేక
గవర్నమెంటు
సాయం ఎసరై
గల్ఫ్ ఉద్యోగంతో
బలైపోయాం బాబు

ముసలితనంలో నేనేమో
పిల్లల్ని పెంచలేక
బాధల్లో మునిగిపోయి
బతికిన శవమైనాను
(ఓ తల్లి వేదన)

- సీరపు మల్లేశ్వరరావు

కవిత్వం

బాల్యానికేది భరోసా...?

అమ్మ చేతి గోరు ముద్దలు
అవ్వ నోటి కథలు కంచికి చేరి
స్పీడు యుగాన్ని స్పూన్ ఫీడింగ్‌నిస్తూ
అన్నప్రాసన నాటికే ఆల్ఫాబెట్స్ రుద్దించే పనిలో కన్నోళ్లు
బండెడు పుస్తకాలు గుదిబండగా పరిణమిస్తున్నా
బండగా బట్టీ పట్టించే ప్రయత్నంలో పంతులోరు
ఏ నినాదాన్ని సమాజానికి చేర్చాలన్నా...
ర్యాలీల పేరిట అనునాదం పలికే బాలలు
అభిరుచుల కలబోతను ఒడబోస్తూ
పోటీతత్వ పరమపద సోపానం వైపు నెట్టేయబడుతూ
ఆటపాటలతో కేరింతలు కొట్టాల్సిన బాల్యం
కళ్లింత చేసుకుని కార్టూన్ నెట్‌వర్కుకి అతుక్కుపోతూ
బుడి బుడి అడుగులతో...
బుల్లితెర అనుకరణలో అంగలేస్తూ
లైవ్ షోల నడుమ బాల్యం చిగురిస్తుందన్న భ్రమలో
అదుపు తప్పిన ఒత్తిడిని నెత్తిన నర్తింపజేస్తూ
సెలబ్రిటీల ఎండమావుల వైపు ఎగబడుతూ
మీడియా మాయాజాలంలో ఇరుక్కుని
బాల్యం బావురుమంటున్నా
బహు బాగుందంటూ చప్పట్ల సందడితో
సుందర బాల్యం చప్పరించబడుతూనే ఉంది!
పరిమళించాల్సిన బాల్యం... పేదరికం మాటున
పనిలో... గనిలో... చెత్త కుండీల్లో...
చిత్తుకాగితాలేరుతూ దర్శనమిస్తూనే ఉంది
చిగురించాల్సిన బాల్యపు అంకురం
పెద్దరికపు అంకుశంతో తూట్లు పొడవబడుతూనే ఉంది!

- ఇల్ల ప్రసన్న లక్ష్మి

నవ్వుల్ - పువ్వుల్

ఎలా?



శ్యామ్: ఒరే నేనొక ప్రశ్న వేస్తాను. సమాధానం చెప్పు.
రామ్: ఆ...అడుగు.
శ్యామ్: నేను పదవ అంతస్తు నుంచి నా గడియారాన్ని కిందకి విసిరేశాను. అయితే ఆ వెంటనే అన్ని అంతస్తుల మెట్లు దిగి వెళ్లి దాన్ని కింద పడకుండా పట్టుకోగలిగాను. ఎలా?
రామ్: ఎలాగేంట్రా! నీ వాచీ ఎప్పుడూ పది నిముషాలు స్లో కదా. అందువల్ల.

గొడుగు వేసుకెళ్లు

మాధవయ్య: ఏంట్రా! అలా ఖాళీగా కూర్చోకపోతే పెరట్లో మొక్కలకు నీళ్లు పొయ్యొచ్చుకదా.
పనివాడు: వాన పడుతోందయ్యా!
మాధవయ్య: అయితే ఏంటి? గొడుగు వేసుకెళ్లు.

ఆహ్వానమా!

తండ్రి: నువ్వు తాగుతావంట్రా!
కొడుకు: ముందు ఇది చెప్పండి నాన్నా! ఇది ఆహ్వానమా? అనుమానమా?

నిషేధం

అధికారి: ఇక్కడ ఈత కొట్టడం నిషేధం మేడమ్!
మహిళ: మరి ఆ విషయం స్విమ్ సూట్ వేసుకోకముందు ఎందుకు చెప్పలేదు?
అధికారి: అందుకు నిషేధం లేదు మేడమ్.

చెవుడు

రాజు: ఆ అమ్మాయికి చెవుడు.
సోము: నీకెలా తెలుసు?
రాజు: 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను' అని చెప్తే ఏమందో తెల్సా!
సోము: ఆ..ఏమంది?
రాజు: 'నా చెప్పులు కొత్తవి' అంది.

పెళ్లి..విడాకులు

సుబ్బారావు: నేను వంట వార్పు, బట్టలుతకడం, ఇల్లు శుభ్రం చేయడంతో విసిగిపోయి పెళ్లి చేసుకున్నానా.
అప్పారావు: అవునా...సరిగ్గా నేను ఆ కారణాల వల్లే విడాకులు తీసుకున్నానా.

గర్వంగా వుంది

తండ్రి: నేను నా కొడుకును చూచి ఎంతగానో గర్వపడుతున్నాను. వాడు మెడికల్ కాలేజీలో వున్నాడు.
స్నేహితుడు: ఏం చదువుతున్నాడు?
తండ్రి: వాడు చదవట్లా. అక్కడ వాడ్నే చదువుతున్నారు.

ఎంట్రన్స్



శీను: వాడేంటి గేట్లో కూర్చుని పరీక్ష రాస్తున్నాడు?
వాసు: అది ఎంట్రన్స్ ఎగ్జామ్ లేరా!

డెలివరీ

పోస్ట్‌మేన్: నేను మీకు ఈ కవర్ ఇవ్వడానికి 5 మైళ్ల దూరం నుంచి వచ్చానండీ.
యజమాని: అనవసరంగా కష్టపడ్డారు. ఎంచక్కా దాన్ని పోస్ట్ చేసి వుండొచ్చుకదా.

కె.వీరేంద్ర, ఒమ్మెవరం, ప్రకాశం.

నిలబెట్టు

టింకు : సాయి! మీ నాన్న పేరు నిలువుగా రాస్తున్నావేంటి?
సాయి : మా నాన్న తన పేరు నిలబెట్టమన్నాడు టింకు. అందుకే నిలువుగా రాస్తున్నాను.

ఏం తింటున్నావ్?

పేషెంట్ : నాకు చాలా నీరసంగా ఉంటోంది డాక్టర్.
డాక్టర్ : రోజూ ఏం తింటున్నావు?
పేషెంట్ : మా ఆయన చేతిలో దెబ్బలు.

డి. సాయి ప్రసాద్, పాత గాజువాక.

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా:
స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

యువత కోసం ఆ భాష వాడాల్సిందే!

పొడుగు లాగూ, టీ షర్టు వేసుకొని, ఏ.సి. గదిలో మంచం మీద కూర్చొని, ల్యాప్‌టాప్‌కు ఫోటాన్ బ్రాడ్‌బ్యాండ్ యు.ఎస్.బి. పోర్ట్ తగిలించి, ఫేస్‌బుక్ చూస్తున్నారాయన. ఆ ల్యాప్‌టాప్‌కి పక్కనే టెరాబైట్ మెమొరీ ఉన్న ఎక్స్‌టర్నల్ హార్డ్‌డ్రైవ్, కంప్యూటర్‌కు అనుసంధానించిన ఓ ఐ-ప్యాడ్ (అందులో కొన్ని వందల పాటల ఆడియో, వీడియోలున్నాయి) కనిపిస్తాయి. ఫేస్‌బుక్ చూస్తున్న ఆ వ్యక్తి తన సొంత బ్లాగ్‌లో నిన్న రాత్రి పెట్టిన టపాకు వ్యాఖ్యలు ఏవైనా వచ్చాయేమోనని మధ్యలో పరిశీలిస్తున్నారు. ఖరీదైన ఫారెన్ సిగరెట్ తాగుతూ, ఇలా ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలతో పనిచేసే ఆ వ్యక్తిని చూస్తే, ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీరో అనుకుంటాం. కానీ, ఆయన ఇప్పటికి 11 ఏళ్ళుగా తెలుగు సినీ రంగంలో స్వరానికి మాటలు పొదుగుతూ, పాటల రచయితగా స్థిరపడిన వ్యక్తి అంటే ఆశ్చర్యపోతాం. జర్నలిస్టుగా జీవితం ప్రారంభించి, పాటల రచయితగా స్థిరపడిన ఆయన - భాస్కరభట్ల రవికుమార్. "రాను రానూ పాట రాయడం కన్నా, రాసిన దానికి ఓ.కె. అనిపించుకోవడమే కష్టమైపోతోంది" అని చెబుతున్న ఈ మాస్ పాటల మాంత్రికుడితో ముఖాముఖి:



వరుసగా పాటలతో విజయం సాధిస్తున్నారు. మాస్ పాటల మంత్రమేదో పట్టుకున్నట్లున్నారే?

మొదటి నుంచీ మాస్ పాటల అవకాశాలు నాకు ఎక్కువగా వచ్చాయి. పైగా, ఇవాళ్టి సినీ కాలమాన పరిస్థితులకు తగ్గట్లుగా యువతరం మనసుకు పట్టేలా పాటలు రాయాలని నా ప్రయత్నం. అందుకే, వాళ్ళకు అర్థమయ్యే మాటలు, వాళ్ళు వాడే పదాలతోనే పాటలో కొత్త భావవ్యక్తీకరణను అందించాలని చూస్తుంటా. ఆ ప్రయత్నంలో నుంచి వచ్చినవే – 'గాల్లో తేలినట్టుందే గుండె పేలినట్టుందే...' ('జల్సా' చిత్రం), 'ఎందుకే రవణమ్మా! పెళ్ళెందుకే రవణమ్మా...' ('బంపర్ ఆఫర్') లాంటి పాటలు. యువతరాన్ని ఆకర్షించే ఆలోచనలు, మాటలతో నిండినవి కావడం వల్లే ఈ పాటలు హిట్టయ్యాయి.

సర్వసాధారణమైన పాటల సందర్భాలుంటున్న ఇవాళ్టి సినిమాల్లో ప్రతిసారీ కొత్తగా చెప్పడానికి ఏముంటుంది?

ఇందాకే చెప్పినట్లు 'జల్సా'లోని పాటలో హీరోయిన్‌తో, హీరో 'గాల్లో తేలినట్టుందే...' అంటూ 'తేనెపట్టు మీద రాయి పెట్టి కొట్టినట్టుందే!' అని రాశాను. ప్రేమలోని తీపినీ, ఆ మానసిక పరిస్థితినీ వర్ణించే ఆ పదప్రయోగం కొత్తగా ఉందని చాలామంది మెచ్చుకున్నారు. అలాగే, 'బంపర్ ఆఫర్'లోని 'ఎందుకే రవణమ్మా...' పాటను గమనిస్తే, సామాన్య జనజీవితం మీద కూడా ఆర్థిక మాంద్యం ఎంతటి ప్రభావం చూపుతోందో ఆ పాటలో చెప్పాను. అలాగే, 'గోలీమార్' చిత్రంలో '...మగాళ్ళు వట్టి మాయగాళ్ళే...' అంటూ వచ్చే పాట ఇవాళ్టి తరం ఆలోచనలకు దర్పణం. 'నేనింతే' చిత్రంలోనే సినీ రంగం గురించి రాసిన 'కృష్ణానగరే మామా...' పాటలో 'పని ఉంటే మస్తురా మామా! లేదంటే పస్తుర మామా...' అని సామాన్య శ్రామికుల కష్టాలను ప్రస్తావించాను. 'మనసారా' చిత్రంలో 'ఫరవాలేదు ఫరవాలేదు! నువ్వెలా ఉన్నా ఫరవాలేదు...' అనే పాట అవతలి వ్యక్తి రంగు, రూపం, అందచందాలతో పని లేకుండా ప్రేమ సాగుతుందని సాంత్వన కలిగిస్తుంది. పాటలో, అందులోని భాషలో, భావంలో ఎక్కువ మంది తమను తాము ప్రతిబింబించుకొనేలా పాట రాసేందుకే ప్రయత్నిస్తున్నా.

మామూలు పాటల్లో సైతం వాటిల్లో చెప్పే భావంలో మీకు నచ్చిన మీ ఇటీవలి ప్రయోగాలు?

'గోలీమార్' చిత్రంలో పోలీసుల గొప్పదనాన్ని చెప్పే పాట రాశా. చిన్నప్పటి నుంచి నాకు పోలీసుల మీద ఉన్న అభిమానాన్నీ, గౌరవాన్నీ రంగరిస్తూ, 'సలామ్ పోలీసు...' అంటూ ఓ పాట రాశాను. అందులో యాసిడ్ దాడులతో సహా ఇవాళ సమాజంలోని సమకాలీన పరిస్థితులు ఎన్నో ప్రస్తావించాను. అలాగే, 'పోకిరి'లోని ప్రత్యేక

నృత్యగీతం 'ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే!...' అందులో ఒక్క బూతు, అశ్లీలం, ద్వంద్వార్థం కూడా వాడలేదు. ఆ తరువాత పూరీ జగన్నాథ్ దర్శకత్వంలోనే 'నేనింతే' చిత్రంలో మళ్ళీ ప్రత్యేక నృత్య గీతం రాయాల్సి వచ్చింది. దాంతో, విభిన్న ధోరణికి వెళ్ళి, వేదాంతాన్ని మిళితం చేస్తూ, 'పుడుతూనే ఉయ్యాల! నువ్ పోతే మొయ్యాల! ఈ నడుమే ఏదో చెయ్యాల...' అని రాశాను. దర్శకుడు పూరీ జగన్నాథ్ కల్పించిన ఆత్మవిశ్వాసంతోనే అలా రాయగలిగాను. అదే విధంగా, 'దేశముదురు' చిత్రంలో కథానాయక పాత్రకు పరిచయ గీతం రాయాల్సి వచ్చింది. సర్వసాధారణంగా ఇలాంటి హీరో ఇంట్రడక్షన్ పాటలు రాయాల్సి వచ్చినప్పుడు 'నాది ఫలానా వంశ రక్తం' అనీ, 'నరికేస్తా, చంపేస్తా' అనీ రాసేస్తూ ఉంటారు. ఆ పద్ధతిలో వెళ్ళకుండా, ఓషో సిద్ధాంతాన్ని కలగలుపుతూ, 'సత్తే ఏ గొడవా లేదు, సత్తే ఏ గోలా లేదు, పుట్టే ప్రతివాడూ సత్తాడోయ్...' అని రాశాను. ఇవన్నీ... మామూలు సందర్భాల్లోని పాటలు కూడా కొత్తగా ధ్వనించేలా ఇటీవల నేను చేసిన ప్రయోగాలు.



'గోలీమార్' ఆడియో ఫంక్షన్ సందర్భంగా భాస్కరభట్ల, గోపీచంద్, ప్రభాస్

కొత్తదనం కోసం ప్రయత్నించేవాడూ, అన్వేషించేవాడూ ప్రతి ఒక్కడూ యువకుడే! అందుకే, రచయిత నిత్య యవ్వనుడు. అంత కన్నా యువకుడు ఇంకెవరూ ఉండరు. ఇక ప్రయోగాల మాటంటారా? నిజం చెప్పాలంటే, నేను చేస్తున్న భారీ ప్రయోగాలేమీ లేవు. ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల, భువనచంద్ర లాంటి ఎందరో రచయితలు ఎన్నెన్నో ప్రయోగాలు చేసేశారు. నేను చేస్తున్నదల్లా వాళ్ళు చేసిన ప్రయోగాలకు కొనసాగింపు మాత్రమే!

కొత్తగా చెప్పాలనుకోవడం సరే! తీరా కొత్తగా చెప్పాలని కూర్చున్నప్పుడు మీకు ప్రేరణ?

రోజూ మనం చదివే పత్రికలు, ఇంటర్నెట్, గూగుల్, యాహూ లాంటి సెర్చ్ ఇంజన్లు! ఇవన్నీ చదువుతా, చూస్తా! వాటి నుంచే ప్రేరణ పొందుతూ ఉంటాను. ఉదాహరణకు, జపాన్‌లో 'ఛెర్రీ పళ్ళ పండుగ' ఒకటి ఉంది. అందరూ ఉత్సాహంగా జరుపుకొనే పండుగ, ఇటీవలి భూకంపం, సునామీ వల్ల ఎవరూ చేసుకోవడం లేదనీ, గణనీయంగా తగ్గిపోయిందనీ ఈ మధ్యే చదివాను. ఆ అంశం గుర్తుగా రాసి పెట్టుకున్నా. నాకు తగిన సమయం, సందర్భం వచ్చినప్పుడు దాన్ని నా పాటలో వాడుకుంటా. అలాగే, ఆడపిల్లల జనాభా తగ్గిపోతోందని ఇటీవలి సర్వేలో చదివాను. ఆ అంశాన్నీ, దాని ప్రభావాన్నీ తనీష్ హీరోగా చౌదరి దర్శకత్వంలో తయారవుతున్న 'కోడిపుంజు' అనే చిత్రంలో వాడాను. ఇలా జనానికి పెద్దగా గుర్తుండని అంశాలను సందర్భోచితంగా వాడుకుంటూ, కొత్తదనంతో పాటను నడిపించడం నాకిష్టం.

కానీ, ఇలాంటి అంశాలు, తెలుగుదనం లేని పదాలతో సినీ సాహిత్య స్థాయి పడిపోతోందని కొందరి వాదన!

(కాస్తంత గంభీరంగా...) చూడండి. మారుతున్న కాలంతో పాటు ఏ కళారూపమైనా మారాలి. దానికి తగ్గ పరిభాషను వాడాలి. అలా కాలంతో పాటు మారకపోతే, పాత కంపు కొడుతుంది. చెరువులో నీటికి నాచు పడుతుంది. కానీ, ప్రవహించే నదికి నాచు పట్టదు. మాటైనా, పాటైనా అలా కాలంతో పాటు మారుతూ, ప్రవహించే నదిలా ఉండాలనేది నా అభిప్రాయం. ఈ మధ్య 'మిరపకాయ్' చిత్రంలో హీరో, హీరోయిన్లు తమ ప్రేమను ఎలా పండుగలా జరుపుకోవాలనుకుంటున్నారో తెలుపుతూ, 'చిలకా! రావే చిలకా!...' పాట రాశాను. అందులో '...ఫేసుబుక్కుల్లో ఛాటింగ్ చెయ్యాలిలే...' అంటూ ఇవాళ యువతరానికి తెలిసిన ఫేస్‌బుక్, ఆర్కుట్, చాటింగ్ మొదలైన మాటలు వాడాను. వాటికి తెలుగులో ఏం చెబుతాం! తాజా 'తీన్ మార్' చిత్రంలో 'ఆలే బాలే ఆలే బాలే...తీన్ మారేలే!' పాటలో కూడా 'అర్థం లేని పరదాలు పీకి పారేద్దాం', 'గూగులంతా వెతికి...', 'ఈగోలన్నీ స్విచాఫ్ చేసేద్దాం' లాంటి మాటలు రాశాను. యువతరానికి సుపరిచితమైన ఈ పరిభాషను వాడితే కానీ, వాళ్ళకు మనం దగ్గర కాలేము! పాటల్లో నేను చేస్తున్న పని అదే!

అంటే మీరు చేసే ఈ ప్రయోగాలు అందరికీ దగ్గరవుతున్నాయంటారు!

నన్నడిగితే కొత్తదనం కోసం ప్రయత్నించేవాడూ, అన్వేషించేవాడూ ప్రతి ఒక్కడూ యువకుడే! అందుకే, రచయిత నిత్య యవ్వనుడు. అంత కన్నా యువకుడు ఇంకెవరూ ఉండరు. ఇక ప్రయోగాల మాటంటారా? నిజం చెప్పాలంటే, నేను చేస్తున్న భారీ ప్రయోగాలేమీ లేవు. ఆత్రేయ, వేటూరి, సిరివెన్నెల, భువనచంద్ర లాంటి ఎందరో రచయితలు ఎన్నెన్నో ప్రయోగాలు చేసేశారు. నేను చేస్తున్నదల్లా వాళ్ళు చేసిన ప్రయోగాలకు కొనసాగింపు మాత్రమే!

ఈ పరిస్థితుల్లో ఇవాళ పాట రచన చేయాలంటే...

కథలో పాట రాయాల్సిన ప్రతి సందర్భాన్నీ మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆ అంశాన్ని పాటలో చెప్పే విధానాన్ని మార్చుకొని, కొత్త కోణాన్ని అనుసరించాలి. ఇవాళ మనమేదో మన సాహిత్య, పాండిత్య పరిజ్ఞానం అందులో చూపించాలనుకుంటే, ప్రేక్షకులు కూడా అందుకు సిద్ధం లేరు. అందుకే పాటలో తొంభై శాతం పదాలు వాళ్ళకు తెలిసినవే ఉండేలా చూసుకుంటూ, మరో పది శాతం పదాలు మాత్రం రచయిత తన సంతృప్తి కోసం ప్రేక్షకుల స్థాయిని పెంచే తెలియని పదాలను వాడాలి. తెలిసిన పదం వల్ల ప్రేక్షకుడి 'ఇగో' తృప్తి చెందుతుంది. తెలియని మిగిలిన కొద్దిపాటి పదాలను అప్పుడు వాళ్ళు నేర్చుకుంటారు. పాటలో మనం చెబుతున్న భావం ముందుగా వాళ్ళకు చేరితేనే కదా, భావ వ్యక్తీకరణ గురించి ఆలోచించేందుకు!

కానీ, ఇలా రచన చేయడం వల్ల భావ సంకరం మాటెలా ఉన్నా, భాష సంకరమవుతోందని మరో విమర్శ ఉంది!

చూడండి. ఇవాళ అచ్చ తెలుగు ఎవరు మాట్లాడుతున్నారు. ఎవరూ మాట్లాడడం లేదు. అన్నీ కలగలుపే! కాబట్టి, మనం తెలుగు వాళ్ళం అని గిరి గీసుకొని కూర్చొనే కన్నా, భారతీయులం అనే స్పృహతో, సమయానికీ, సందర్భానికీ తగ్గట్లు అన్ని భారతీయ భాషా పదాలనూ పాటలో వాడుకోవాల్సిందే! ప్రతి భాషలోనూ ఆ యా పదాలకు వాటికంటూ ఓ లాలిత్యం, ఔచిత్యం ఉంటాయి. ఉదాహరణకు, రామ్‌చరణ్ తేజ్ తొలి చిత్రంలో హీరోయిన్ పూర్తిగా మద్యం నిషాలో ఉండగా వచ్చే పాటలో 'న తూనే మూఝ్ కో దేఖా... కిందా మీదా కేక....' అని రాశాను. అక్కడ బాణీతో పాటు ఆ అమ్మాయి చదువు, అప్పుడున్న పరిస్థితిని చెబుతూనే ప్రేక్షకులకు వాళ్ళదైన మాటల్లో విషయం చెప్పాలని అలా రాశాను. అలా చిన్న చిన్న గమ్మత్తులు చేయడం నాకిష్టం.

(మరిన్ని ఆసక్తికరమైన విషయాలు పైవారం)

- రెంటాల జూనియర్

గొలుసు

మినుకు మినుకుమంటూ గుడిసెలో దీపం వెలుగుతోంది. చుట్టుపక్కల అంతా చీకటే. గుడిసెలో అవ్వ దిగులుగా కూర్చుంది. పక్కనే మంచంలో పడుకున్న ముసలోడికి మూడు రోజుల నుండి ఒకటే జ్వరం. ఏమీ తినడం లేదు. మూలుగుతూ మూసిన కన్ను తెరవడంలేదు. ముసలోడి మీద బెంగతో అవ్వ కూడా ఏమీ తినలేదు. ఈ పూటే ఇన్ని గంజి నీళ్లు తాగింది. అతని ఒంటిమీద చెయ్యి వేసి మెల్లగా నిమిరింది. ఒళ్లంతా అగ్గిలాగ కాలుతోంది.

"ఇదిగో అయ్యా! ఏమైనా ఆసరాపడు గంజి తెస్తాను" అంది అవ్వ.

ముసలోడు "వద్దు" అన్నట్టుగా తలూపాడు. ఆమె మరింత కుంగిపోయింది. పెద్ద కొడుక్కి పొద్దుననంగా చెప్పింది. ఎల్లమ్మ గుడికాడ పంతులు గారు నాడి చూసి మందులు ఇస్తాడని. ఎలాగైనా పంతులుగారిని ఇక్కడకు తీసుకురమ్మని మరీ మరీ చెప్పింది.

వినీ విననట్టుగానే వెళ్లిపోయి ఇంతవరకూ రాలేదు. చిన్నోడిక్కూడా "అయ్య" గురించి చెప్పింది. వాడూ చిరుబుర్రులాడుకుంటూ వెళ్లిపోయాడు. కనీసం అయ్య ఒంటిమీద చెయ్యివేసి జ్వరం ఎలా ఉందని కూడా చూడలేదు. అవ్వకు మాత్రం ఏం చేయాలో పాలుపోలేదు. పంతులు దగ్గరకు తీసుకుపోవాలంటే ఎలా? తానొక్కదానితో అయ్యే పనేనా? ఆలోచనలో పడింది.

రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వాళ్లవి. రిక్షా నడిపితే గానీ ఐదు వేళ్లు నోట్లోకి పోవు. ముసలోడికి నాలుగు రోజుల కిందట ఎవరిదో సామాను తీసుకెళ్లే గిరాకీ తగిలింది. పైసలు వస్తాయన్న ఆశకొద్దీ ఓపిక లేకపోయినా సామానంతా తీసుకెళ్లాడు. ఇంటికి వచ్చేటప్పుడు నాలుగు అరటిపండ్లు కూడా పట్టుకొచ్చాడు. అవ్వకు చాలా సంబరం అనిపించింది. ముసలోడికి ఒక పండు ఇచ్చి తనొకటి తిన్నది. మరొకటి తిందామనుకుంటే తన కొడుకులు గుర్తొచ్చారు.

ఆమెకు ఇద్దరు కొడుకులు. పక్క ఊళ్లో ఉన్న చుట్టాల పిల్లల్నే ఇద్దరు కొడుకులకు ఇచ్చి పెళ్లి చేసింది. పెళ్లి చేసిందే కానీ వాళ్లు పట్టుమని పదిరోజులైనా అవ్వ దగ్గర లేరు. ఐనా ఆమె బాధపడలేదు. వాళ్ల సంసారం బాగుంటే చాలనుకుంది. ఇద్దరు కొడుకులూ చెరొక చోట గుడిసెలు వేసుకుని రిక్షా నడుపుతూ కాలం వెళ్లదీస్తున్నారు. పెద్దోడికి ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు. చిన్నోడికి ఇద్దరూ ఆడపిల్లలే. అందుకే ముసలోడు రిక్షా నడిపి తెచ్చిన పైసలతోటే కాలం వెళ్లబుచ్చింది.

◆◆◆

ముసలోడు వయసులో ఉన్నప్పుడు .... ఆ పైసా ఈ పైసా జమచేసి మెడలోకి చిన్నగొలుసు చేయించుకుంది. దాన్ని చూసుకుని ఎంతో మురిసిపోయేది. ఒకసారి పక్క ఊళ్లో బంధువుల ఇంట్లో పురుడైతే వెళ్లింది. అక్కడున్నవాళ్లంతా గొలుసునే చూశారు. కొందరైతే తీసి తమ మెడలో వేసుకుని మురిసిపోయారు. అవ్వకు కూడా గర్వంగా అనిపించింది. ఇంటికొచ్చాక గొలుసు తీసి సందుగలో పెట్టింది. అదొక్కటే ముసలోడి తర్వాత ఆమెకు బాగా ఇష్టమైనది.

ఇప్పుడు మాత్రం ముసలోడి గురించి అవ్వకు దిగులుగా వుంది. అడుగుల చప్పుడు విని తలెత్తి చూసింది. పెద్దోడు వచ్చాడు. పంతులు దగ్గరకు పోతే ఆయన ఇంకా రాలేదట. ఇదే విషయం చెప్పి పోదామని వచ్చాడు. వచ్చేటప్పుడు అయ్య కోసం ఏమైనా తినడానికి తెస్తాడనుకుంది. కానీ ఏమీ తీసుకురాలేదు. అయినా బాధపడలేదు. అతను కొంచెంసేపు కూర్చుని వెళ్దామని లేచాడు. ఈలోపే చిన్నోడు వచ్చాడు.

పంతులు అయ్యనే తీసుకురమ్మని చెప్పాడట.

అవ్వ మరేమీ మాట్లాలేదు. ముసలోడు నడిపే రిక్షాలోనే పంతులు దగ్గరికి తీసుకుని పొయ్యారు. పదిరూపాయలు ఫీజు తీసుకుని నాడి పరీక్షించాడు. ఏదో అనుమానం వచ్చినవాడిలా నొసలు చిట్లించాడు. అవ్వ ఏమైందని ఆత్రుతగా అడిగింది. "ఇదేదో పెద్ద రోగమే, పైసలుంటేనే వైద్యం చేస్తా" అన్నాడు. అవ్వ మరింత కుంగి పోయి కొడుకుల వైపు చూసింది. తమ వల్ల కాదన్నట్లుగా ఇద్దరూ తల తిప్పుకున్నారు. అలా చేసినందుకు ఆమె ఏమీ అనుకోలేదు. రిక్షా నడిపి చాలీచాలని పైసలతోటి వాళ్ల జీవితమే గడవడం కష్టం! ఇక ముసలోడి సంగతి ఏం చూస్తారు? అందుకే ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది. పంతులుగారిని బతిమిలాడి ఎంతో కొంత పైసలు ముట్టజెపుతానంది. ఆయన ఒప్పుకున్నాడు. ఆరాత్రికి ముసలోడిని అక్కడే వుంచి ముగ్గురూ గుడిసెకు వచ్చారు.

అవ్వ గొలుసు తీసి కొడుకుల చేతిలో పెట్టి, ఎక్కడైనా అమ్మి పైసలు తెమ్మంది. వాళ్లు ససేమిరా ఒప్పుకోలేదు. పైగా వాళ్ల పిల్లల పెళ్లిళ్ల కోసం ఈ బంగారం పనికొస్తుందని వాదించారు. తండ్రి గురించి అప్పుడు కూడా వాళ్లు పట్టించుకోలేదు. ఆయన బతుకుతాడో లేదో? అది వాళ్లకనవసరం.

"చచ్చే ముసలోడికి పైసలు ఖర్చు చేయడమెందుకు?" అన్నాడు చిన్నోడు. పెద్దోడు దానికి ఏకీభవించాడు. ఇద్దరు కొడుకులు అంత ఖచ్చితంగా చెప్పినా ఆమెకు కోపం రాలేదు. ఏడుపొచ్చింది. తమ పేదరికానికి జాలిపడింది. వాళ్లకు కావలసింది గొలుసు. తనకు కావలసింది ముసలోడి ప్రాణం. భర్తకి జ్వరం ఎలా నయమవుతుందనే బెంగ. ఆయనతోటే తన సంతోషం, కష్టం, సుఖం, జీవితం అన్నీ...! ఒక్క నిమిషం ముసలోడు కళ్లముందు మెదిలాడు. కన్నీళ్లు తుడుచుకుంది.

ఆ రాత్రి ఎవరికీ నిద్ర పట్టలేదు. కొడుకులకు గొలుసు గురించి ఆలోచనైతే అవ్వకు ముసలోడి గురించి ఆవేదన. పంతులుగారికి పైసలు ఎలా ఇవ్వాలి? ముసలోడి జ్వరం ఎలా నయమవ్వాలి? ఇవే ఆమె ముందున్న ప్రశ్నలు! తెల్లారింది. దాంతోపాటే అవ్వ బతుకు కూడా తెల్లారింది. ముసలోడు చచ్చిపోయాడు. ఎవరికీ పైసల భారం లేకుండా ముసలోడు కన్ను మూశాడు. పేదరికం అతని జీవితాన్ని బలి తీసుకుంది.

శవం పక్కనే కూర్చుని కుమిలి కుమిలి ఏడుస్తోంది అవ్వ. ముసలోడు లేని జీవితం అంతా చీకటే అనిపించింది.

"ఊరుకో అవ్వా! కాలం తీరి అయ్య పోయిండు. కొడుకులను చూసుకుని బతుకు" జనంలో నుండి ఎవరో అన్నారు. అవ్వకు నిజమే అనిపించింది. ముసలోడు చచ్చినా తనకు తలకొరివి పెట్టే ఇద్దరు కొడుకులున్నారు. తలెత్తి కొడుకుల వైపు చూసింది. ఇద్దరూ గొడవ పడుతున్నారు. అయ్య దహనసంస్కారం చెయ్యాలంటే పైసలు కావాలి కదా. అందుకే నువ్వంటే నువ్వే చెయ్యాలని వాదించుకుంటూ గొడవ పడుతున్నారు. అది చిలికి చిలికి గాలివానయింది. పనిలో పనిగా అవ్వ గురించి కూడా మాట్లాడుతున్నారు. గొలుసు తీసుకున్న వాళ్లే అవ్వను సాకాలట!

"గొలుసు వద్దు, అవ్వ వద్దు" ఇది పెద్దోడి మాట. చిన్నోడి మాట కూడా అదే. శవం అక్కడుండగానే వాళ్లిద్దరూ అలా గొడవపడడం అవ్వకు బాధగా ఉంది.

అవ్వ కళ్లలో నీళ్లు ఇంకిపోయాయి. అప్పటికే వీళ్ల గొడవ చూసి, అక్కడున్న జనమే చందాలేసి ముసలోడి దహనసంస్కారానికి ఏర్పాట్లు చేశారు. అవ్వ ఒక నిర్ణయానికి వచ్చింది. సందుగలోంచి గొలుసు తీసి ఇద్దరు కొడుకులకు ఇచ్చి పంచుకొమ్మంది. కొడుకులిద్దరూ తల దించుకున్నారు. ఏడ్చారు. తల్లి ఒడిలో, తండ్రి శవం మీద పడి వెక్కి వెక్కి ఏడ్చారు. అలా ఎంత సేపు ఏడ్చారో! తల్లిని తామే సాకుతామన్నారు. బతిమిలాడారు. క్షమించమన్నారు. ఆమె సరేనంది. ముసలోడి శవం కదిలింది. కాలం కూడా కదిలింది. అక్కడ అవ్వ ఉండలేకపోయింది. కొడుకులకు భారం అవుతానని ఎటో వెళ్లిపోయింది. ఎక్కడుందో కూడా ఎవరికీ తెలీదు.

- మాసం నవీన్

పల్నాటి చరిత్రకు మరో కోణం



తెలుగునాట చిరపరిచితమైన పల్నాటి వీరగాథలో మహామంత్రిణిగా నాయకురాలు నాగమ్మ చుట్టూ ఎన్నో అపప్రథలు, అభియోగాలు. చరిత్ర పుస్తకాల్లో ప్రతినాయకురాలిగానే ఆమె దర్శనమిస్తుంది. ఈ పరిస్థితే పల్నాడు రచయితల సంఘం అధ్యక్షులు వైహెచ్‌కె మోహన్‌రావులో ఆలోచనను రేకెత్తించింది. ఆగ్రహాన్ని కలిగించింది. 'పురుషాధిక్య భావజాలం సమాజపు నరనరాన పాతుకుపోయిఉన్న మధ్యయుగపు రోజుల్లో ఒక మహిళకు అన్యాయం జరిగే అవకాశం లేదా ... అలా జరిగిఉంటే వాస్తవమేంటి?' ఇది ఆయనకు కలిగిన ప్రధాన సందేహం. దీంతో ఆయన పరిశోధన ప్రారంభించారు. ఆ పరిశోధనలో దాచేస్తే దాగని సత్యాలు వెలుగులోకి వచ్చాయి. చరిత్ర చీకటి గర్భాన మినుకుమినుకుమంటూ కనిపించీ, కనిపించకుండా మిగిలిఉన్న ఆ వాస్తవాలను వెలికి తీసుకురావడానికి మోహన్‌రావు చాలా శ్రమే తీసుకున్నారు. ఏళ్ల తరబడి కృషి చేశారు. చారిత్రక ఆధారాలను క్రోడీకరించారు. దేశీయ, విదేశీయ చరిత్రకారుల రచనలను, శాసనాలను, ప్రాచీన సాహిత్యాన్ని, జానపద గాథలను విస్తృతంగా పరిశోధించారు. నాగమ్మ ధైర్య సాహసాలను, వ్యక్తిత్వాన్ని, రాజనీతి నైపుణ్యాన్ని కళ్ల ముందు పరిచారు. 'తొలి మహామంత్రిణి నాయకురాలు నాగమ్మ ('చరిత్ర దాచిన పల్నాటి ప్రామాణిక దర్పణం')అంటూ ఆయన రాసిన 68 పేజీల ఈ పుస్తకం నాగమ్మను నిజమైన నాయకురాలిగా మన ముందు ఆవిష్కరింపచేస్తుంది. పల్నాడు చీలికకు, యుద్ధానికి, అనంతర పర్యవసానాలకు కారకురాలిగా నాగమ్మను బోనెక్కించిన చరిత్రే ఇంతవరకు చదివిన వారికి ఈ పుస్తకం ఒక షాక్ ఇస్తుంది. ఇప్పటి వరకు పల్నాటి చీలికకు నాగమ్మే కారణమని, కోడిపందేల్లో మోసపూరితంగా గెలుపొందిందని, రాయబారిగా వచ్చిన అలరాజును హతమార్చిందని, పల్నాటి యుద్ధానికి కారణం ఆమేనని, ఆ యుద్ధంలో ఆమె పరాజితగా మిగిలిందన్నది జనబాహుళ్యంలో విస్తృతంగా ప్రచారంలో ఉండి, తరతరాలుగా నమ్ముతున్న అంశాలు. మోహన్‌రావు ఈ అంశాలపైనే దృష్టి సారించారు. వీటిని అసత్యాలని తన రచనలో నిరూపించారు. తన వాదనను బలపరిచే సాక్ష్యాధారాలను పుస్తకంలో పొందుపరిచారు. ముందుమాటలో ప్రజానాట్యమండలి పూర్వ కార్యదర్శి దేవి దీనిని 'సాహసరచన'గా అభివర్ణించారు. ఒక వక్రీకరణ పట్ల ఉండే న్యాయమైన కోపంతో ఈ రచన చేశారని ఆమె పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయులు రావూరి ప్రసాద్ ఈ రచనను 'ధర్మాగ్రహం'గా అభివర్ణించారు. ఆయనే పేర్కొన్నట్లు సమాజంలో బలంగా నాటుకుపోయిన నమ్మకాలను ప్రశ్నించడం ఏటికి ఎదురీదడమే! ఆ సాహసానికి పూనుకుని వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన మోహన్‌రావు నిజంగా అభినందనీయులు. ఆయన వెలుగులోకి తెచ్చిన వాస్తవాలేమిటి? వాటికున్న ఆధారాలేమిటి? నాగమ్మను నిజమైన నాయకురాలిగా ఎలా నిరూపించారు? అన్న అంశాలకు సమాధానాలకోసం పుస్తకాన్ని చదవడమే మార్గం.

తొలి మహామంత్రిణి నాయకురాలు నాగమ్మ (చరిత్ర దాచిన పల్నాటి ప్రామాణిక దర్పణం)- వైహెచ్‌కె మోహన్‌రావు, పేజీలు: 68, ధర: రు.60/-, ప్రతులకు: రచయిత, ఇంటినెం. 11-61/3, జెపి రోడ్. పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా, ఫోన్ : 9440154114

- వి.రాజగోపాల్

కొత్త పుస్తకాలు

అంతర్మథనం మొదలైతే చాలు!

నేడు తల్లిదండ్రులకు ఒకటే హైరానా! పిల్లల్ని బాగా చదివించాలి. వాళ్లు మంచి ఉద్యోగంలో చేరాలి. లక్షలు సంపాదించాలి. సంఘంలో హోదా, గౌరవం పెరగాలి. మాకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు రావాలి. అదే అబ్బాయిల తల్లిదండ్రులైతే మమ్మల్ని వెతుక్కుంటూ అమ్మాయి తల్లిదండ్రులు క్యూ కట్టాలి. మేం వాడి చదువుకోసం పెట్టిన పెట్టుబడంతా వడ్డీతో సహా కట్నం రూపంలో రాబట్టాలి. కాలు మీద కాలు వేసుకుని శేషజీవితం హ్యాపీగా గడిపెయ్యాలి. ఇవన్నీ పిల్లాడు పుట్టగానే నిర్ణయించేసుకుంటారు. ఇక పసితనపు పరదాలు తొలగకముందే పిల్లలను ట్యూషన్లు, కోచింగులు అంటూ ఒత్తిడి చేస్తారు. ఇలాంటివారికోసమే ఆవిర్భవించిన కార్పొరేట్ కాలేజీలు సీటు గ్యారెంటీ అంటూ వేలకు వేలు దండుకుంటాయి. పంజరంలో ఉంచి పిల్లల్ని రాచిరంపాన పెడతాయి. కానీ వీటిని తట్టుకోలేక పిల్లలెంత నలిగిపోతున్నారో అటు తల్లిదండ్రులు, ఇటు విద్యాసంస్థలు గుర్తించరు. ఈ పోటీప్రపంచంలో నిలవలేక, తల్లిదండ్రులకు తమ బాధ వివరించి చెప్పలేక అర్ధాంతరంగా అసువులుబాసే ముక్కుపచ్చలారని విద్యార్థులను నిత్యం పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. చదివిన క్షణం శ్మశానవైరాగ్యం కలిగినా, మరుక్షణం పిల్లలను చదువు, చదువని ఆంక్షలు పెట్టడం ప్రతి ఇంటా జరిగే తంతే! నేడు సమాజంలో ఇంతగా పాతుకుపోయి, ప్రభావితం చేస్తున్న ఈ అంశాన్నే సింహప్రసాద్ తన నవలావస్తువుగా తీసుకున్నారు. ఇతరులతో అనుక్షణం పోల్చుకుంటూ తల్లిదండ్రులు పిల్లల ఆశలు, ఆకాంక్షలను ఆదిలోనే నిర్దాక్షిణ్యంగా తుంచేయడం...వారిలో యాంత్రికతను పెంచి పోషించడం... చదువు తప్ప మరో ప్రపంచం లేకుండా వారిని మరబొమ్మల్లా మార్చడం సింహప్రసాద్ చక్కగా వివరించారు. అదే సందర్భంలో పిల్లల ఇష్టాయిష్టాలకు, అభిరుచులకు ప్రాధాన్యతనిచ్చి పెంచిపెద్దచేసిన తల్లిదండ్రులను, వారి బిడ్డల బంగారు భవిష్యత్తునూ మరో పక్క చూపారు. తండ్రి ముకుందం అంచనాలను అందుకోలేక... అలాగని తండ్రిని నిరాశపుచ్చలేక... నిర్మొహమాటంగా చెప్పలేక సతమతమయ్యే బాబు పాత్ర మన మదిలో నిలిచిపోతుంది. అనుకున్నవన్నీ పొందినా తానేం కోల్పోయాడో చివరికి ముకుందానికి అవగతమవుతుంది. కానీ అప్పటికే పరిస్థితి చేజారిపోతుంది. జీర్ణించుకోలేని పాఠకుని మనసు ఒక్కసారిగా కలుక్కుమంటుంది. డాలర్..డాలర్ చదవడంవల్ల కొందరిలోనైనా అంతర్మథనం మొదలైతే రచయిత కష్టం ఫలించినట్లే!

డాలర్..! డాలర్..! సింహప్రసాద్, పేజీలు: 156, వెల: 80/-, ప్రతులకు: అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు మరియు శ్రీశ్రీ ప్రచురణలు.

- కె.అరుణ

చూద్దామా

అమెరికా అనుభవాలు

డెబ్బై ఏళ్లకు కాని నాకు అమెరికా చూసే అవకాశం రాలేదు. "అదేమన్నా గొప్పా?" అని అడగరనే కొండంత ధైర్యంతో ముందుకు సాగుతున్నా. చైనావాళ్ల తర్వాత అమెరికాలో ఎక్కువగా వుండే ప్రాచ్యులు మనదేశానికి చెందినవాళ్లే. వాళ్లలో విద్యార్థులుంటారు, ఉద్యోగస్తులుంటారు. భార్యల హోదాలోనో, భర్తల హోదాలోనో వెళ్లిన వాళ్లుంటారు. వాళ్లు కన్న పిల్లలుంటారు. ఆ పిల్లలను పెంచేందుకు వచ్చిన బామ్మలూ ఉంటారు. నేనూ, నా భార్యా మాత్రం కేవలం యాత్రికులుగానే వెళ్లాం.

- రావెల సాంబశివరావు

పియోరియా విమానాశ్రయం

నేను ఉద్యోగరీత్యా రెండు మూడు సార్లు విమానాలెక్కిన అనుభవం ఉంది. మనదేశంలోనే తిరిగాను కానీ విదేశాలకు వెళ్లలేదు. నా భార్య విమానం ఎక్కడం ఇదే మొదటిసారి. ఆమెతో పాటు నాకూ గుండె దడగానే ఉంది. ఆమె ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టరుగా పనిచేసినప్పుడు వృత్తిలో భాగంగా చేసిన ప్రయాణాలను మినహాయిస్తే ఎక్కువగా ఇంటిపట్టునే ఉండేది. ఎప్పుడైనా, ఎక్కడికైనా ప్రయాణం చేయాలనుకుంటే రైళ్లు ఆగిపోయేవి, సెమినార్లు రద్దయ్యేవి. వర్క్‌షాపులు వాయిదా పడేవి. అంతెందుకు వీసాకు బయలుదేరినప్పుడు కూడా మేమెక్కవలసిన రైలు పన్నెండు గంటలు ఆలస్యంగా వచ్చింది. చేసేదిలేక మరో రైల్లో వెళ్లాం.

ప్రయాణంలో ఇబ్బందులేమీ లేకుండానే పియోరియా చేరుకున్నాం. మేమెక్కిన విమానం ఎతిహాడ్ ఎయిర్ లైన్స్‌కు చెందింది. అది మాకు అంతబాగా తెలిసిన పేరుగా కన్పించలేదు కానీ అక్కడ విమానాలు బాగానే ఉన్నాయి. నా భార్య రెండు మోకాళ్లకు, నడుముకు ఆపరేషన్లు చేయించుకుంది. అందుకే ఆమె సౌకర్యార్థం అమెరికాలో ఉండే ఆమె మేనల్లుడు భరత్ (అంతకుముందు మా ఇంట్లోనే మా పిల్లల్లో ఒకడిగా పెరిగాడు) మాకు బిజినెస్ క్లాస్ టిక్కెట్లు కొన్నాడు. అందువల్ల ప్రయాణం హాయిగానే జరిగింది. అవసరమైనవాళ్లకు విమానంలో పడకల అడుగున శరీర మర్దనకు అనువైన యంత్రాల ఏర్పాటు ఉంది. ఎందుకో ఆ మర్దన నాకు నచ్చలేదు.

మేము ఎక్కిన విమానం 25 జూన్ 2010న ఉదయం నాలుగు గంటలకు హైదరాబాదులో బయలుదేరింది. నాలుగు గంటల ప్రయాణం తర్వాత అబుదాబి చేరింది. అక్కడ మూడు గంటలు విశ్రాంతి తీసుకుని మరో విమానం ఎక్కాం. 14 గంటల సుదీర్ఘ ప్రయాణం తర్వాత చికాగో చేరుకున్నాం. అప్పుడు అక్కడ సమయం 25-6-2010న సాయంత్రం నాలుగు గంటలయింది. మేము గడిపిన 21 గంటల సమయానికిగాను 12 గంటలు మాత్రమే లెక్కలోకొస్తుంది. మిగతా 9 గంటల కాలం ఎక్కడ మాయమైనట్లు? ఒకవేళ తిరిగి వచ్చేప్పుడు సర్దుకుంటుందేమో చూద్దాం.

ఒకనాడు వివేకానందుడు చికాగోలో భారత దర్శనం గావించాడు. పైగా అది లాండ్ అఫ్ లింకన్ అని స్ఫురించగానే నాకు చాలా ఆనందం కలిగింది. అక్కణ్నుండి మూడు గంటలు ప్రయాణించి పియోరియా చేరుకున్నాం. ఎనిమిది కావస్తున్నా సూర్యుడు ఇంకా పశ్చిమదిశన వెలిగిపోతూనే ఉన్నాడు. ఎక్కడ గుంటూరు - ఎక్కడ పియోరియా! ఎక్కడి క్రమబద్ధం గాని ట్రాఫిక్ - ఎక్కడి సిపాయి శిక్షణలో నడిచే కార్లు? ఎక్కడి రణగొణ ధ్వనులు - ఎక్కడి ప్రశాంతత? ఎక్కడి దుమ్మూధూళి - ఎక్కడి పరిశుభ్రత? ఇలా ఆలోచిస్తుండగానే పొద్దుగూకింది.

దేశం, కాలం మార్పు నామీద ప్రభావం చూపిందేమో! రాత్రి పూట నిద్ర పట్టడం లేదు. అందుకు కారణం మనకు పగలు, వాళ్లకు రాత్రి, వాళ్లకు పగలు మనకు రాత్రి కావడమేనని అర్థమయింది. కనుక ఆ తేడాల మేలిముసుగును కాలమే తొలగించి నేను నిద్రాదేవి ఒడిలో సేదతీరేట్లు చేయాలి.

అమెరికాలోని బంధుగణం ఒక్కొక్కరుగా పలుకరిస్తున్నారు. మా మరదలు కూతురు వింధ్య (మిషిగాన్ విశ్వవిద్యాలయం నుండి అప్పుడే ఎం.ఎస్. పట్టభద్రురాలయింది) అమెరికా ప్రయాణాన్ని గురించి పూసగుచ్చినట్లు రాయమంది. ఆమె కోరుకున్నట్లుగా పూసగుచ్చితే ఇది ఇలా వుండదు. ఏదయితేనేం ప్రయాణాన్ని గురించి రాసేందుకు మొదట స్ఫూర్తినిచ్చింది ఆమే. తర్వాత గుంటూరులోని నా బాల్య మిత్రుడు కోరాడు. చివరకు లెఫ్టిస్ట్ స్టడీ సర్కిల్ వారు ఇది రాసిన తర్వాతే వేరే ఏదైనా రాయమన్నారు. అలా నా అమెరికా ప్రయాణం గురించి రాయడం జరిగింది.

నా నిద్ర సమస్య కొద్దిగా తీరినట్లనిపించింది. మనదేశంలోలాగే ఇక్కడ కూడా తెల్లవారు జామున నాలుగు గంటలకు మెలకువ వస్తోంది. ఆ సమయంలో వెన్నెల పిండారబోసినట్లు కన్పించింది. అయితే రోజు రోజుకూ ఆ తెల్లదనం తగ్గుతోంది. అందుక్కారణం రాబోయేది అమావాస్యే. అక్కడ సూర్యుడూ, చంద్రుడూ చెరో దిక్కున ఒకే ఎత్తులో ఉదయం తొమ్మిది గంటల సమయంలో కూడా కన్పిస్తున్నారు. కాకపోతే ఆ సమయంలో ఒకరు తీక్షణంగా ఉంటే మరొకరు వెలవెలబోతూ దర్శనమిస్తారు. ఉదయం, సాయంత్రం సంధ్యా సమయాల్లో సూర్యుడు తనని తేరిపార చూడనిచ్చేవాడు కాదు. కళ్లు భరించలేనంతటి తీక్షణత ఉండేది. అయితే సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాత వచ్చే వెలుగు ఆహ్లాదకరంగానే ఉంది. చంద్రుని అస్తమయ వెలుగుల్లోంచి సూర్యోదయపు వెలుగు తొంగి చూసేది. ఇదంతా ఇంట్లోనే కూర్చొని చూసేవాణ్ణి. అందుక్కారణరం ఏమిటా అని ఆలోచిస్తే తెలిసింది. ఇక్కడ కిక్కిరిసి పోయినట్లు ఇంటి మీద ఇల్లు లేకపోవడమేనని. పైగా ఇళ్లు బారులు తీరినట్లుగా నిర్మించారు. ఇంటి ముందు రోడ్లు విశాలంగా ఉన్నాయి. ఇంటి వెనుక జాగా కూడా ఎక్కువగానే ఉంది. ఫుల్టన్‌లో ఒక డాక్టరుగారు చెప్పారు, ఇల్లు కట్టేందుకు ఎకరం స్థలం కావాలనేది అక్కడి నియమమని. పట్టణాల్లో కంటే పల్లెల్లోనే ఇంటి చుట్టూ

షాపింగ్ మాల్



అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా...



జంతు ప్రదర్శనశాలలో ...



జంతు ప్రదర్శనశాలలో ...



ఖాళీస్థలం ఎక్కువగా ఉంది. బహుళ అంతస్తుల భవనాలన్నీ డౌన్ టౌన్లలోనే కనిపించాయి. అవి మన ఒన్‌టౌన్ల మాదిరిగా కిక్కిరిసి ఉన్నాయి.

డౌన్‌టౌన్ కాని ప్రాంతంలో ఇంటి చుట్టూ ఖాళీ స్థలమంతా 'లాన్' పెంచి, దాన్ని సకాలంలో 'ట్రిమ్' చేయవలసిందే. అలా చేయకపోతే పక్కింటివాళ్ల ఫిర్యాదు చేస్తారు. అప్పుడు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఇక ఇక్కడ ఇంటికొకక చెట్టు విధిగా పెంచాలన్న నియమమూ ఉంది. పూల మొక్కలు, కూరగాయల మొక్కలు... ఇలా వాళ్ల వాళ్ల అభిరుచుల్ని బట్టి పెంచుకుంటారు.

తొలిసారిగా షాపింగ్‌కు వెళ్లింది కర్టెన్ రాడ్ల కోసం. ఇక్కడ అసలు చిన్న దుకాణమనేదే కన్పించలేదు. అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల, ఉప్పు, పప్పు... ఇలా ఏది కావాలన్నా పెద్ద షాపులకు వెళ్లాల్సిందే. పోనీ అవి నడిచే దూరంలో ఉంటాయా అంటే అలా కాదు, కారులోనే వెళ్లాలి. కొన్నిచోట్ల షాపంతా చుట్టివచ్చామంటే మైలుదూరం పైనే నడిచామన్నమాట. ఆ షాపుల్లో దొరకని వస్తువంటూ ఉండదు. ఇక్కడున్న మన తెలుగు వాళ్లు కొందరు పెరుగు తోడు పెట్టుకుంటారు. ఎక్కువ మంది 'యోగర్ట్' అనే పెరుగునే కొనుక్కుంటున్నారు. కూరగాయలకంటే మాంసం రకాలే ఇక్కడ ఎక్కువగా దొరుకుతున్నాయి. భారతదేశానికి చెందినవాళ్లు నిర్వహించే ఒకటి, అరా దుకాణాల నుండి కూరగాయల్ని, ఊరగాయల్ని తెచ్చుకుంటారు. న్యూజెర్సీ, చికాగో వంటి ప్రదేశాల్లో ఇలాంటి దుకాణాల సంఖ్య ఎక్కువగా ఉంది.

మేం అమెరికా చేరిన వెంటనే ఒక లాంగ్ వీకెండ్ వచ్చింది. మామూలుగా శని, ఆదివారాలు వీకెండ్ సెలవులు. వాటికి ముందూ, వెనుకా ఏవయినా సెలవులు కలిస్తే అది లాంగ్‌వీకెండ్ అవుతుంది. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం జులై 4వ తేదీన. ఈ సందర్భంగా లాంగ్‌వీకెండ్ వచ్చింది. ఇక ఆ సమయంలో భరత్ ఇల్లంతా సందడే సందడి. అతని తమ్ముడు శరత్ కుటుంబం, అతని మేనత్త డా॥రంగనాయకి (అమెరికాలో మరో వైపున ఉంటుంది), మరో మేనత్త కొడుకు ఈశ్వర్ చంద్ కుటుంబం, ఇంకో మేనత్త కూతురు వింధ్య అందరూ అక్కడికి చేరుకున్నారు. మేము కూడా అక్కడే వుండడంవల్ల ఇల్లంతా సందడే సందడి.

అందరం కలిసి ఒకరోజు పియోరియాలోని జంతు ప్రదర్శనశాల చూసేందుకు వెళ్లాం. అక్కడ ఆఫ్రికా ఖండపు వాతావరణాన్ని సృష్టించి దారిపొడవునా వాళ్ల సంగీతం వినిపించారు. అక్కడ జంతువుల్ని చూసే ఏర్పాటు చాలా ఆకర్షణీయంగా ఉంది. ఆ సంగీతం వింటుంటే జానపదుల, శ్రమజీవుల సంగీతం ప్రపంచంలో ఎక్కడైనా ఒకేలా వుంటుందనిపించింది. జిరాఫీలను, జీబ్రాలను తొలిగా, అతి దగ్గరగా చూచింది అక్కడే. అక్కడి ఒక మెషీన్‌లో ఒక సెంటు నాణెం వేస్తే అది సాగ్గొట్టినట్లయి ఆ మ్యూజియం ముద్ర వస్తుంది. అది ముద్రించేందుకు 50 సెంట్లు మెషీన్‌లో వెయ్యాలి.

మేము అమెరికాకు వెళ్లిన రెండో రోజునో, మూడో రోజునో నా భార్య 'మార్నింగ్ వాక్'కి వెళ్దామంది. నేను ఉలిక్కిపడ్డాను. ఆమె మోకాళ్లకు, నడుముకు ఆపరేషన్ జరిగినందువల్ల గుంటూరులో ఉన్నప్పుడు ఎన్నడూ అలా నడుస్తాననలేదు. మా ఇంటి చుట్టూ ఉన్న కళ్యాణ మండపాలకు కూడా కారులోనే తీసుకెళ్లమనేది. భరత్ ఇంటిముందు రోడ్డుపై తూర్పుగా నాలుగిళ్లు దాటితే ఇక ఇళ్లు లేవు. అక్కడికి వెళ్లి తిరిగి వస్తుండగా మేం మాట్లాడుతున్న తెలుగు విని పక్కింటాయన పలకరించారు. కుశల ప్రసంగాల తర్వాత తిరిగి నడక ప్రారంభించాం. రెండిళ్లు దాటగానే తనిక నడవలేనని ఆగిపోయింది. నేను ముందుకు సాగాను. ఓ ఫర్లాంగు దూరం వెళ్లానో లేదో అప్పటికప్పుడు మబ్బులు పట్టి ఉరుములు, మెరుపులు. వెనుదిరిగి గబగబా వచ్చేశాను. అలా ఆ పూటకు మార్నింగ్ వాక్ నీరుగారిపోయింది. కానీ నేను మాత్రం అమెరికాలో ఉన్నంత కాలం ఉదయమో, సాయంత్రమో తీరిక చేసుకుని ఓ అరగంట నడుస్తూనే ఉన్నా. లేకుంటే తిన్నది అరిగేదెట్లా?!

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం జులై 4 రానే వచ్చింది. ఆరోజు రాత్రికి ప్రతి చోటా (ప్రతి ఊళ్లో, పట్టణంలో) బాణాసంచా పేల్చారు. అవి ఒక గంటసేపు ఆగకుండా పేలుతూనే ఉన్నాయి. నల్లని ఆకాశంలో రంగురంగుల వెలుగుల్ని చూసి ఆనందించాం. నల్లని ఆకాశంలో వివిధ వర్ణాలు... చూసొచ్చి భోజనం చేసి నిద్రపోయా. ఉదయం ఐదు గంటలకు లేచా. మరో అరగంటలో మా మరదల్ని విమానం ఎక్కించేందుకు బయలుదేరాలి. కాగితం, కలం పుచ్చుకుని ఒక పావుగంటలో కవిత రాశాను. విమానాశ్రయానికి వె దారిలో అది విన్పించాను. బాగుంది, పత్రికకు పంపమంది. అందుకు దాన్ని ఆంగ్లంలోకి అనువదించా. ఒకరిద్దరు దాన్ని ముందుగా ఆంగ్లంలో రాసి తర్వాత తెలుగులోకి తర్జుమా చేశాననుకున్నారు.

మిచిగన్ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం.ఎస్ పట్టా పుచ్చుకున్న వింధ్య మాత్రమే మాతో ఉంది. మిగతా వాళ్లంతా ఎటువాళ్లు అటు వెళ్లిపోయారు. తర్వాత వారాంతానికి చికాగో వెళ్లి అక్కడి యాత్రాస్థలాలను దర్శించాలనుకున్నాం.

(మరిన్ని విశేషాలు పైవారం)

రాజులు రంగప్పల వివాహాలనగానే మనకు గుర్తుకు వచ్చేది వారి ఆడంబరాలే. పురాతన ప్రాసాదాలు, ఆధునిక కార్లున్నా దర్పంకోసం గుర్రపు బగ్గీలు, రాచరికాన్ని ప్రతిబింబించే దుస్తుల గురించి వినే అమాయకులు దొరకాలే గాని ఎంతైనా చెప్పుకోవచ్చు. అమెరికాలో అతి తక్కువ ఖర్చుతో వివాహం చేసుకోవాలంటే అటా రాష్ట్రానికి వెళ్లాల్సిందే. అక్కడ హనీమూన్ ఖర్చు మినహా మిగిలిన తతంగానికి 13,214 డాలర్లు సరిపోతుందట. అదే తతంగానికి న్యూయార్క్ మాన్‌హటన్‌లో 70,030 డాలర్ల సమర్పయామిట. ఇక ఈ నెల 29వ తేదీన జరగనున్న బ్రిటీష్ రాకుమారుడి వివాహ ఖర్చు వీటికి ఎక్కడా అందదు. వివిధ అంచనాల ప్రకారం 130 మిలియన్ డాలర్లు.వివాహం, విందులకు వరుడి తండ్రి, నానమ్మ ఖర్చు చేస్తుండగా వధువు తల్లిదండ్రులు తమ వంతుగా ఆరంకెల సొమ్మును బ్రిటీష్ ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారట. వివాహ దినాన్ని జాతీయ సెలవుగా ప్రకటించినందున, సెలవు వేతనంతో పాటు పనిచేసే వారందరికీ రెట్టింపు వేతనాలివ్వాలి. మరి దివాళారాజ్యంలో జనానికి పొదుపు పేరుతో వాతలు పెట్టి బుల్లి రాజు పెళ్లికి చేసే కోట్లాది పౌండ్ల దండగమారి ఖర్చు విశేషాలేంటో ఈ వారం అట్టమీది కథలో చూద్దామా...!

దివాళా రాజ్యం వెడ్డింగ్ వైభోగం

-ఎం.కోటేశ్వరరావు

బ్రిటీష్ రాకుమారుడు ప్రిన్స్ విలియమ్స్, సామాన్య యువతి కాటె మిడిల్టన్ (ఎనిమిది సంవత్సరాలు డేటింగ్ చేసిన తరువాత అధికార యుతంగా) తాము వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు 2010 నవంబరు 16న నిశ్చితార్థంలో ప్రకటించారు. వారిద్దరూ కెన్యా అడవుల్లో తారసపడినపుడు విలియమ్స్ ఆండ్రూస్(28) విశ్వవిద్యాలయ విద్యార్థిని కాటె మిడిల్టన్(29) ప్రేమలో పడ్డాడు. ఈనెల 29న వెస్ట్ మినిస్టర్ అబేలో వివాహం జరగనుంది. రాచకుటుంబానికి చెందిన వెస్ట్‌మినిస్టర్ అబేలో వివాహాలే కాదు అంత్యక్రియలు కూడా జరుగుతాయి. అక్కడి సాంప్రదాయం ప్రకారం బ్రిటీష్ రాకుమారుడి వివాహం జరిగిన వెంటనే సతీమణి రాణిగా మారిపోతుంది. ఆ పరంపరలో కాటే మిడిల్టన్ ఇంగ్లండ్ ఆరవ కాథరీన్ అవుతుంది. (రాకుమారుడుగాని, రాకుమార్తెగాని రాచకుటుంబాల్లోని వారినే వివాహం చేసుకోవాలనే నియమం లేదు. అయితే ఇంగ్లండ్ రాజు కాథలిక్ మతస్తురాలిని వివాహం చేసుకోరాదని 1701 నాటి సెటిల్‌మెంట్ చట్టంలో పేర్కొన్నారు.) వివాహం తరువాత ప్రిన్స్ విలియం రాణితో కలిసి తొమ్మిది రోజుల అధికార పర్యటనకు కెనడా వెళతారు.

ఇక వివాహ, విందు సమయంలో వధూవరులైన కాటె, విలియమ్ ఎటువంటి బట్టలు వేసుకుంటారు? ఎలా నడవాలి,ఎలా, ఎక్కడ కూర్చోవాలి అన్నది కూడా చర్చనీయాంశమే. వధువు ఎలాంటి దుస్తులు ధరిస్తుందన్నది ఆ సమయం వరకు రహస్యమే. ఎందుకంటే వివరాలు బయటకు తెలిస్తే కొద్ది గంటల్లోనే మార్కెట్లో అలాంటి డిజైన్ దుస్తులు అందుబాటులోకి వచ్చేస్తాయి. వరుడు విలియమ్స్ రాయల్ ఎయిర్‌ఫోర్స్ పైలట్‌గా పని చేశాడు గనుక వివాహ సమయంలో మిలిటరీ దుస్తుల్లో ఉంటాడట. ఇక ఈ పెళ్లి గురించి బ్రిటీష్ పత్రికలు చేస్తున్న హడావుడి అంతా ఇంతా కాదు.

ఎంకి పెళ్లి సుబ్బి.....

ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందని ఒక సామెత. ఇప్పుడు రాకుమారుడి పెళ్లి బ్రిటన్‌కు అలాంటి స్థితినే తెచ్చిపెట్టింది. అసలే ఆర్థిక వ్యవస్థ తుమ్మితే ఊడిపోయే ముక్కులా ఉంది. అదనంగా ఒక బ్యాంకు సెలవు భారమే 32.8కోట్ల డాలర్లట. దేశార్థికాభివృద్ధి 0.1శాతం మందగిస్తుందని ఆర్థికవేత్తల అంచనా. అసలు రాచరికమే అజాగళ స్థనం వంటిదైతే దీనికి వృధా ఖర్చు మరొకటని అనేక మంది పెదవి విరుస్తున్నారు. అయితే ఇలాంటి సందర్భాలలో విదేశీ పర్యాటకులు వస్తారని, తద్వారా ఎంతో ఆదాయం వస్తుందని చెప్పేవారు కూడా లేకపోలేదు. ఆ... ఇదీ ఒక గొప్పే. ఫ్రాన్స్‌లో ఏ రాజులున్నారని, మన విండసర్ పాలెస్ కంటే అక్కడి వెర్సెయిల్స్ పాలెస్‌ను చూసేందుకే జనం ఎక్కువగా వస్తారని గాలి తీస్తున్నవారు లేకపోలేదు.

పొదుపు పేరుతో అసలే అన్నింటికీ ప్రభుత్వం కోతలు విధిస్తుంటే ఈ పెళ్లితో చచ్చే చావొచ్చింది అని నిట్టూర్చుతున్నారు తల్లిదండ్రులు, ముఖ్యంగా ఉద్యోగులైన వారు. ఎలాగంటారా? సెలవుల్లో పిల్లలు ఇల్లు పీకి పందిరేయకుండా ఉండాలంటే వారికి వినోదమో, విహారమో ఉండాలి. అందుకోసం బ్రిటన్ తల్లిదండ్రులకు ఏడాదికి 960 కోట్ల పౌండ్ల ఖర్చు అవుతుందట. ఈ ఏడాది బకింగ్ హాం పాలెస్‌లో పెళ్లి కనుక సెలవులు పెరిగాయి. దాంతో తల్లిదండ్రులకు అదనంగా 30 కోట్ల పౌండ్లు చేతి చమురు వదులుతుందట.

విలియమ్, కాటె వివాహ వార్త వెలువడగానే కరవులో అధికమాసంలాగా

అసలే పొదుపు చర్యలతో సంక్షేమ చర్యలకు కోత పెడుతున్న సర్కార్ రాణిగారింట్లో పెళ్లి పేరుతో ఎన్ని భారాలు మోపుతుందో అని సామాన్యులు కళవళ పడుతున్నారు. ఖర్చు ఎంతైతేనేం 62 కోట్ల పౌండ్ల ఆదాయం వస్తుందని లెక్కలేసిన వారు ఉన్నారు. దేశంలో పరిస్థితి బాగోలేదని రాచకుటుంబానికీ తెలుసు. అందువల్లనే వారు కూడా కొంత ఖర్చు భరిస్తారని ఒక ప్రతినిధి వెల్లడించాడు. బకింగ్‌హాం పాలెస్‌లో జరిగే విందు ఖర్చును రాణి భరిస్తారని, సాంప్రదాయాన్ని పక్కన పెట్టి వధువు తలిదండ్రులు కూడా కొంత మొత్తం విరాళంగా ఇస్తారని తెలిపారు. అయితే పెళ్లి కంటే వచ్చిన అతిథులకు భద్రత కల్పించేందుకు ఎక్కువ అవుతుందని అంచనా. ఇటీవలి కాలంలో అత్యంత ఖర్చుతో కూడిన సందర్భంగా ఇది ఉండబోతున్నది. బంధు మిత్ర సపరివారంగా వచ్చే రాచకుటుంబ అతిథులకు అవసరమైన ఏర్పాట్లకు వేలాది మంది పోలీసులను సమీకరించాల్సి ఉంటుంది.

గతంలో చార్లెస్ వివాహం సందర్భంగా ఆరులక్షల మంది జనం వీధుల్లోకి వచ్చారు. పెళ్లి ఖర్చు 30 మిలియన్లయితే భద్రతా ఖర్చు 80 మిలియన్ పౌండ్లయింది. ఇక నగరాన్ని అందంగా ఉంచేందుకు, పెళ్లి తరువాత శుభ్రం చేసేందుకు అవసరమైన ఖర్చు కూడా తక్కువేమీ కాదు. ఇప్పుడు అంతకంటే ఎక్కువే మరి.

జనం మనసులో ఏముంది?

అసలు రాణిగారి కుటుంబంలో పెళ్లి అంటే సామాన్య పౌరులేమనుకుంటున్నారన్నది ప్రశ్న. మీడియా తామేమనుకుంటే జనం కూడా అదే అనుకుంటున్నారని ప్రచారం చేయటం మనకు తెలిసినదే. అయితే బ్రిటీష్ రాజరికాన్ని వ్యతిరేకించే వారే మంటారంటే 79శాతం మందికి ఎలాంటి అభిప్రాయం ఉండదట. జనం రాజకుటుంబాన్ని వ్యతిరేకించరు, కొందరు ఇష్టపడతారు, అయితే నిజంగా ప్రేమించేవారెవరూ ఉండరట. వివాహ సమయంలో పదకొండు రోజులు సెలవులు రావటంతో కావాలంటే వీడియోల్లో తరువాత చూడవచ్చు, విదేశాలకు విహార యాత్రలకు వెళ్లే మహదావకాశం వచ్చిందంటూ అత్యధిక బ్రిటీషర్లు దేశం వెలుపలే ఉంటారని కొందరి అంచనా. జనంతో సంబంధంలేని, అదనపు ఖర్చు తప్ప మరో ప్రయోజనం లేని రాజకుటుంబాల పెళ్లికి ఇంత ఆర్భాటం అవసరమా అని విసుక్కుంటున్నవారు లేకపోలేదు. ఈ పెళ్లిని చూసి మన యువతీ యువకులేమన్నా నేర్చుకుంటున్నారా అంటే అదీ లేదు, ఎందుకీ దండగమారి వ్యవహారం అంటున్నారు. ఇంగ్లండ్, వేల్స్ ప్రాంతాలలో వివాహ బంధంలో బందీలవుతున్నవారు నానాటికీ తగ్గిపోతున్నారు. పెళ్లి చేసుకోని తలిదండ్రులకు పుడుతున్న పిల్లలు 46శాతానికి చేరారని ఈనెల 17 సామాజిక న్యాయ కేంద్రం విడుదల చేసిన వివరాలు వెల్లడించాయి. పదహారేళ్ల వయస్సు వచ్చేసరికి కుటుంబాలతో ఉంటున్న పిల్లలు సగం మందికూడా ఉండటం లేదు. దీనికి కారణం విడాకులు కాదు, సహజీవనం చేసే వారు విడిపోవటమే అని అంచనా. అలాంటి వారు పరీక్షల్లో తప్పటం, మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వంటి దురలవాట్లకు లోనవుతున్నారు.

మాంసం కొట్టు వాడి పాటి చేయని ఒబామా

పశ్చిమ దేశాల్లో సామాన్యులు వివాహం చేసుకోవాలంటే ఆహ్వాన పత్రికల్లో బంధుమిత్ర సపరివారంగా వచ్చి ఆశీర్వదించమని అస్సలు రాయరు. కార్డులు అచ్చేసే వారు కూడా తక్కువే. వధూవరులు తమ ఫోటో కార్డులను 150 నుంచి 250 మందికి మాత్రమే అదీ సమాచారాన్ని పంపేవే ఎక్కువగా ఉంటాయి. అదే రాజుగారి పెళ్లి గనుక బంగారు పూతతో రాజసం ఉట్టి పడే కార్డులతో దాదాపు 1,900 మందిని ఆహ్వానించారట. విలియమ్స్ నాన్నమ్మ తన నివాసమైన బకింగ్‌హాం పాలెస్‌లో 600 మంది అతిథులకు మధ్యాహ్న విందు ఇస్తుండగా విలియమ్స్ తండ్రి చార్లెస్ 300 మందికి రాత్రి పసందుకు ఆహ్వానాలు పంపారట. సాంకేతికంగా చూస్తే వివాహం ప్రభుత్వ ఉత్సవం కాదు. అందువలన ప్రోటోకాల్స్ పాటించాల్సిన అవసరం లేదు. అయితే తామాహ్వానించిన 1900 మందికి రాచమర్యాదలు జరగాల్సిందేనని బకింగ్‌హాం పాలెస్ చెబుతున్నది. వధువు కాటే మిడిల్టన్ ఆహ్వానించిన వారిలో తన గ్రామం బకిల్‌బరీకి చెందిన మాంసంకొట్టు , పచారీదుకాణం, పబ్ యజమానులు ఉన్నారు. ఎలిజబెత్ రాణి 50 మందిని, చార్లెస్ దంపతులు 250 మందిని, వధూవరులు 250 మందిని, కాటే కుటుంబం వందమందిని ఆహ్వానించింది. ప్రిన్స్ ఆండ్రూ మాజీ భార్య సారా ఫెర్గూసన్‌కు ఆహ్వానం లేదు గాని ఆమె ఇద్దరు కుమార్తెలను పిలిచారు. ఎన్నికల ప్రచారంలో ఉన్నకారణంగా రాలేనని కెనడా ప్రధాని స్టీఫెన్ హార్పర్, దేశంలో పరిస్థితులు బాగోలేవు కనుక రాలేనని బ్రహెయిన్ రాజు తెలియచేశారు.

ఇక అమెరికా అధ్యక్షుడు ఒబామాకు ఆహ్వానం లేదు. వివాహానికి వచ్చే అతిథులెవరన్నది ముందురోజు వరకూ రహస్యంగానే ఉండేట్లున్నది. ఆ జాబితా గురించి మీడియా చిలవలు పలవలు అల్లుతోంది. అనేక మంది బ్రిటన్ ప్రముఖులు పిలిచినా ఎగేసుకుంటూ పోవటానికి మాకేమీ పనిపాటలు లేవనుకుంటున్నారా అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ రహస్యంగా తమకేమైనా ఆహ్వానం ఉందా అని కూపీ లాగుతున్నవారెందరోనట. ధనికులతో పాటు రాజకుటుంబీకులకు బార్లలో మద్యం సరఫరా చేసినవారు, యోగా గురువుల వంటి వారందరూ ఆహ్వానాలను ఆశిస్తున్నారు.

అప్పుడు ఇప్పుడు...

ఈ పెళ్లి ఈ దశాబ్దపు అతి పెద్ద సంఘటనగా చరిత్రలో నమోదవుతుందని ప్రచారం ఊదరగొడుతున్నారు. మరోవైపు తండ్రి చార్లెస్-డయానా వివాహ సమయంలో ఉన్న దారుణమైన ఆర్థిక పరిస్థితే నేడూ ఉన్నదని పోలుస్తున్నారు కొందరు. నాడు ఆర్థిక మాంద్యం అయితే ఇప్పుడు, మాంద్యంతో పాటు బడ్జెట్ కోతలు తోడయ్యాయి. గత నెల 26న లండన్ వీధుల్లో దాదాపు ఐదు లక్షల మంది బడ్జెట్ కోతలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిపారు. చార్లెస్ వివాహానికి కొన్ని నెలల ముందు 1981లో కడుపు మండిన జనం బ్రిక్స్‌టన్ వంటి చోట్ల దాడులకు దిగారు. అనేక దుకాణాలను తగుల పెట్టారు. ఇప్పుడు కూడా ఉద్యోగాలు, విద్య, వైద్యం, తదితర సామాజిక సంక్షేమానికి కోత వంటి అంశాలతో జనం ఆగ్రహంతో ఉన్నారు. మూడు దశాబ్దాల నాడు మొత్తం బ్రిటన్ నిరుద్యోగులు 25లక్షలు. ఇప్పుడు పరిస్థితి మరింత దిగజారింది, యువకులైన నిరుద్యోగుల సంఖ్యే పదిలక్షలు దాటినట్లు తాజాగా బిబిసి ప్రకటించింది. అప్పుడూ ఇప్పుడూ కన్సర్వేటివ్ పార్టీ వారే అధికారంలో ఉన్నారు. అప్పుడు కూడా లేబర్ పార్టీపై అసంతృప్తితో జనం కన్సర్వేటివ్‌లకు ఓటేశారు. ఇప్పుడు కూడా సరిగ్గా అందుకే లేబర్ పార్టీ ఓడిపోయింది. పరిస్థితిని బాగు చేయాలంటే సంక్షేమ పథకాలకు కోత పెట్టాలని అప్పుడూ ఇప్పుడూ కన్సర్వేటివ్ పార్టీ జనం మీదే దాడికి దిగింది.



అత్తను మించే కోడలు

రాచకుటుంబాలలో వివాహ సమయంలో వధువులు సాధారణంగా తమకు ఇష్టమైన రంగులతో కూడిన వివాహ గౌను ధరిస్తారట. కాటే మిడిల్టన్ అత్తగారైన డయానా ధరించిన గౌను మోడల్ దుస్తుల విక్రేతలకు కాసుల వర్షం కురిపించింది. ఇప్పుడు అత్తను మించిన కోడలుగా సరికొత్త గౌను ధరిస్తుందని కొన్ని నెలల నుంచే ఉత్సుకతను రేపే ప్రచారం ప్రారంభమైంది. గౌను మోడల్‌ను అనుకరించేందుకు డిజైనర్లు కన్నులు కాయలు కాచేలా నిరీక్షిస్తున్నారు. ఇప్పటికే నిశ్చితార్థం రోజున కాటే ధరించిన బ్లూ కలర్ మోడల్ దుస్తులను అమ్మాయిలు విరగబడి కొంటున్నారట. ఈ విషయంలో చైనీయులు కూడా పోటీ పడుతున్నారు. అక్కడ ఇటీవలి కాలంలో ఇంటర్నెట్ విస్తరణ అనూహ్య వేగంతో విస్తరించింది.


కాటే మిడిల్టన్, డయానా

ఎవరి గోల వారిది

ఈస్టర్ పండగ, రాచకుటుంబంలో పెళ్లి కారణంగా వచ్చిన అదనపు సెలవుల కారణంగా తమ వ్యాపారాలు బాగా ఉంటాయనుకున్నవారు కొందరు నీరుగారిపోతున్నారు. సెలవులు ఎక్కువగా వచ్చినప్పటికీ విదేశీ విహారానికి బదులు దేశంలోనే గడపాలని బ్రిటీషర్లు అనుకుంటున్నారన్నది తాజా వార్త. ఈస్టర్ సెలవులకు సాధారణంగా ప్రతి ఏటా 25 లక్షల మంది విదేశాలకు వెళతారు. అలాంటిది ఈ ఏడాది ఇంకా ఎక్కువ ఉంటారనుకుంటే పది లక్షల మందిలోపే విమాన టిక్కెట్లు బుక్ చేసుకున్నారని ఆ కంపెనీల వారు లబోదిబో మంటున్నారు. ఖర్చుల తగ్గింపు, సమ్మె పిలుపుల కారణంగా తమ ప్రయాణాలను మానుకున్నట్లు 25శాతం మంది చెప్పారు.

రాచకుటుంబంలో 1960 మే ఆరున జరిగిన రాణి మార్గరెట్ వివాహం తొలిసారిగా టీవీలో ప్రసారమైంది. రెండు కోట్ల మంది చూసినట్లు అంచనా. ఆ తరువాత ఇంక చెప్పేదేముంది. రాజరిక వివాహాలను పెద్ద ఆదాయవనరుగా టీవీ ఛానళ్లు మార్చివేశాయి. ఈనెల 29న జరిగే వివాహాన్ని ప్రపంచంలో రెండు వందల కోట్ల మంది చూసే అవకాశం ఉందని టీవీలు చెప్పుకుంటున్నాయి.

రాజు ఎదవ హెన్రీ ఆరు సార్లు వివాహం చేసుకున్నాడు. వారిలో నలుగురు సామాన్యులు. వారిలో అనే బోలిన్, కాథరిన్ హొవార్డ్ అనే వారికి రాజే ఉరి శిక్ష విధించాడు. ఒక భార్య పురిటి సమయంలో మరణించింది. రాజరిక కుట్రల్లో తనను రక్షించిన ఆరవ మహిళను హెన్రీ తరువాత వివాహం చేసుకున్నాడు.

చెత్తబుట్టలో మహాత్మాగాంధీ కానుక !!

కట్నం తెచ్చుకోవటం ఇచ్చుకోవటం మనకే కాదండోయ్ రాచకుటుంబాలలో కూడా ఉంది. కొన్ని చిత్ర విచిత్రాలు కూడా వాటిలో చోటు చేసుకున్నాయి. పదకొండవ రాజు హెన్రీ వివాహం చేసుకున్న ఫ్రెంచి వధువు ఎలియనార్ ఫ్రాన్స్‌నుంచి ఎక్విటెయిన్ ప్రాంతాన్ని కానుకగా తెచ్చుకుంది. కింగ్ రిచర్డ్ తన సతీమణి బెరెంగారియా నుంచి సైప్రస్‌ను పొందాడు.

పదకొండవ ఎలిజబెత్ రాణిని 1947లో వివాహం చేసుకున్న గ్రీస్ రాకుమారుడు ఫిలిఫ్ రెండవ ప్రపంచ యుద్ధపు పొదుపు చర్యల కారణంగా రాణిగారికి 131 నైలాన్ స్టాకింగ్స్, 500 డబ్బాల పైనాపిల్ పండ్లు, ఒక కుట్టుమిషన్, స్నానాలకు వాడే స్పాంజ్, బంగాళా దుంపల తొక్కతీసే పీలర్ మాత్రమే కానుకలుగా తెచ్చాడట. మన మహాత్మాగాంధీ తాను స్వయంగా వడికిన నూలుతో తయారు చేసిన లేస్ ట్రే కవర్‌ను కానుకగా పంపారట. అయితే బకింగ్‌హాం పాలెస్ సిబ్బంది దానిని మగాళ్లు మొలకు చుట్టుకునే చాలీచాలని తుండుగా భావించి పడవేశారట.

అంతా బిజినెస్సే

ఛీ ఛీ అమ్మే వారికి బుద్ధి లేకపోయినా ఈ విషయం రాసే వారికైనా ఉండొద్దా పోయే కాలం గాకపోతే అని తిట్టుకోకండి. ఇంతకీ ఆ విషయం ఏమంటే 'నిరోధ్'లను తయారు చేసే ఒక కంపెనీ వారు విలియమ్స్ వివాహ సందర్భంగా ఒక ప్రత్యేక ఉత్పత్తిని వినియోగదారులకు అందిస్తున్నామని ప్రచారం చేయటమేగాక అమ్మకాలు కూడా మొదలెట్టిందట. దానికి ' లై బ్యాక్ అండ్ థింక్ ఆఫ్ ఇంగ్లాండ్' అని ఒక స్లోగన్ కూడా జత చేశారు. దాని అర్థం 'పడక గదిలో ఎలాంటి భయాలు పెట్టుకోవద్దని' విక్టోరియా రాణి తన కుమార్తెకు ఇచ్చిన సలహా అట. ఇంకా దీని గురించి చాలా చెబుతారు గాని అవన్నీ సెన్సార్‌కు సంబంధించినవి. ప్రతి పాకెట్‌లో మూడు నిరోధ్‌లున్నాయట, దానిపై 'ఆ' బొమ్మకు బదులు మామూలు దంపతుల ఫొటో ఉంటుందట. ఇకపోతే ప్రభుత్వం తన వంతుగా రాణీగారి ఇంట్లో పెళ్లి సందర్భంగా నిశ్చితార్థ గుర్తుగా ఒక బంగారు నాణాన్ని వెలువరించింది. ఇంక నూతన వధూవరుల బొమ్మలున్న కప్పులూ, టీ సెట్లు, ఆట బొమ్మల సంగతి సరేసరి.

వివాహ పిలుపుల్లో రాజకీయాలు

రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండవచ్చు వివాహానికి ఆహ్వానించకపోతే ఎలా అని ఎవరినైనా మినహాయిస్తే పెళ్లి పెద్దలు గ్రామాల్లో మందలించటం తెలిసిందే. అయితే అలాంటి రాజకీయాలు బ్రిటన్ రాజరిక వివాహాల్లో ఎప్పటి నుంచో ఉన్నాయంటే నమ్ముతారా? పాతరోజుల్లో బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్ మధ్య సత్సంబంధాల కోసం ఈ వివాహాలను ఒక అవకాశంగా వినియోగించుకొనే వారు. స్కాట్స్ రాణి మేరీ(15), ఫ్రెంచి డౌఫిన్ డె విన్సోయిస్(14) వివాహం స్కాట్లాండ్-ఫ్రెంచి మధ్య సత్సంబంధాలతో పాటు ఒకటవ ఎలిజబెత్ రాణిపై వత్తిడి తెచ్చేందుకు తలపెట్టారు. ఎందుకంటే ఆమె అక్రమ సంతానం కావటంతో పాటు ప్రొటెస్టెంట్ మతస్తురాలు గనుక 1558 నాటి ఐరోపా పరిస్థితుల్లో ఎలిజబెత్ బ్రిటన్ రాణి కావటానికి వీల్లేదని కొందరు అభ్యంతర పెట్టారు.దాంతో సహజంగానే ఆ వివాహం రాణికి అంగీకారం కాదు.అయినా ఆమె వాంఛకు వ్యతిరేకంగా జరిగింది. అప్పటి కుట్రలు, కుయుక్తులలో రాణి ఎలిజబెత్ తనకు పోటీగా వచ్చిన వరుసకు సోదరి అయిన మేరీని అరెస్టు చేయించి 19 సంవత్సరాల తరువాత ఉరితీయించింది. అందుకే పాతరోజుల్లో వివాహాలు కేవలం రాజభవనాలకే పరిమితమై వాటిలో ఉన్న చర్చిలలోనే జరిగేవి. విదేశీ అతిథులు వచ్చే వారు కాదు, ఎందుకంటే ఎక్కడ ఏ కుట్ర జరుగుతుందో ఎవరు ప్రాణం తీ స్తారో



తెలియదు కదా!

బ్రిటీషర్లకు ఇప్పుడు కావాల్సింది బొచ్చే?

ప్రస్తుతానికి వస్తే 1947లో మౌంట్‌బాటన్‌ను వివాహం చేసుకున్న ఎలిజబెత్ రాణి ఇష్టం లేకపోయినా అమెరికా సర్కార్‌కు ఆహ్వానం పంపింది. అమెరికా ఒకప్పుడు బ్రిటన్ వలసగా ఉన్న విషయం తెలిసినదే. అందుకే ఆ కోపంతో పెళ్ళిళ్లకు పిలిచినా అమెరికా అధ్యక్షులు గతంలో చాలా మంది హాజరు కాలేదు. ట్రూమన్‌కు ఎలిజబెత్ రాణి 1947లో పంపిన ఆహ్వానం అవమానించేదిగా ఉంది. వివాహానికి ఒక అధికార ప్రతినిధిని పంపమని ఆహ్వానంలో ఉన్నట్లు ట్రూమన్ గ్రంథాలయ పరిశోధకుడు రాండీ సోవెల్ వెల్లడించాడు. ఇప్పుడు బ్రిటన్‌కు కావాల్సింది ఇదే అన్నట్లు ఒక గిన్నెను బహుమతిగా పంపి ట్రూమన్ బదులు తీర్చుకున్నాడు. ఆ తరువాత 1960లో మార్గరెట్ వివాహానికి ఐసెన్ హోవర్ దంపతులను అసలు ఆహ్వానించలేదు. వారు మిమ్మల్ని పిలవక పోయినా నాకు ఆహ్వానం వచ్చింది ఏం చేయంటారు అని రాయబారి అడిగితే ఒక చిన్న బహుమతి పంపు అని ఐసెన్ హోవర్ బదులిచ్చాడట. తరువాత 1973లో నిక్సన్ కుటుంబాన్ని కూడా ఆహ్వానించలేదు. అయితే ఆ పెద్దమనిషి వాటర్‌గేట్ కుంభకోణంలో అప్పటికే మునిగి ఉన్నాడనుకోండి. ఎడ్వర్డ్ వివాహనికి క్లింటన్ వెళ్లలేదు. దానికి బ్రిటన్ ప్రధాని టోనీబ్లెయిర్‌ను కూడా పిలవలేదు. రాజకీయ నాయకులను పిలవలేదని రాజభవనం ప్రకటించింది. చార్లెస్-డయానా వివాహానికి ఆహ్వానం అందుకున్న రీగన్‌పై వివాహానికి ముందు హత్యాప్రయత్నం జరిగింది. దాన్నుంచి ఆయన బాగానే కోలుకున్నప్పటికీ వివాహానికి భార్య నాన్సీని మాత్రమే పంపాడు.

రాజు హెన్రీ

ఒబామాను ఎందుకు పిలవలేదు?

చార్లెస్-డయానా వివాహాన్ని ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించి దేశాధినేతలను ఆహ్వానించారు. ఇప్పుడు రాజభవన కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. అందుకే ఒబామాకు ఆహ్వానం లేదని చెబుతున్నారు. అయితే ఆండ్రూ-సారా ఫెర్గూసన్ వివాహం కూడా రాజభవన్ వ్యవహారంగానే జరిగినప్పటికీ అధ్యక్షుడు రీగన్ సతీమణికి మాత్రమే స్వదస్తూరీతో ఆహ్వాన పత్రిక పంపారు. అయితే నాన్సీ హాజరైన రెండు వివాహాలు విడాకులతో విఫలమయ్యాయి. ఆ సెంటిమెంటుతోనే ఒబామాను ఆహ్వానించటం లేదా? మరో అంశం ఏమంటే బ్రిటన్ ప్రధాని గార్డన్ బ్రౌన్ అమెరికా పర్యటనకు వెళ్లినపుడు ఆయనకు ప్రభుత్వ అతిథి హోదాలో విందు ఇవ్వలేదని, ఇతరత్రా అవమానకరంగా వ్యవహరించారని, దానికి ప్రతీకారంగా ఒబామాను ఆహ్వానించకుండా కసి తీర్చుకుంటున్నారని ఒక ప్రచారం. ఈ వివాహానికి ప్రపంచంలోని పెద్ద పెద్ద రాజకుటుంబాలన్నింటినీ ఆహ్వానించారు. వారి దర్పం వేరు. ఒబామా, ఫ్రెంచి అధ్యక్షుడు సర్కోజీ వచ్చినా వారు రాచమర్యాదలను పొందలేరు, కావాలంటే వారు కూడా రాజులతో కలిసి భోజనం చేయవచ్చు అన్నట్లుగా పరిస్థితి ఉంటుందని అమెరికా వ్యాఖ్యాతలు పేర్కొన్నారు. అన్నింటికంటే ప్రచారంలో ఉన్న ఇంకొక అంశం ఏమంటే ఒబామా దంపతులను ఆహ్వానిస్తే ప్రపంచ దృష్టినంతటినీ మిచెల్లి ఒబామా తనవైపు తిప్పుకుంటుందని అందుకే వారి పేరు జాబితా నుంచి కొట్టివేస్తున్నట్లు వరుడు విలియమ్స్ చెప్పారని గుసగుసలు.

★

ఏవేవో...!

వైభవంతో అట్టహాసంగా వివాహం చేసుకోవటమే కాదు, దొంగ పెళ్లి చేసుకున్న రాకుమారుడు కూడా ఉన్నాడు. రెండవ కింగ్ జేమ్స్ 1660లో అనీ హైడ్ అనే ఒక సాధారణ యువతిని రహస్యంగా అర్ధరాత్రి వివాహం చేసుకోవటం దేశంలో గగ్గోలు రేపింది. అయితే తరువాత సర్దుకున్నారనుకోండి.

- బ్రిటీష్ రాజకుటుంబాలలో వివాహ నిశ్చయ ఉంగరాన్ని అమ్మ, అమ్మలనుంచి తీసుకొని పెడతారట. ఇప్పుడు వరుడు విలియమ్స్ తన తల్లి డయానా ఉంగరాన్ని వధువు కాటేకు తొడిగాడట. ఇక్కడే అసలు చిక్కంతా వచ్చి పడింది. డయానా ఉంగరంగా వర్ణించింది, ఆమెను వివాహం చేసుకున్న చార్లెస్ తొడిగిందా లేక ఆమెతో పాటు కారు ప్రమాదంలో మరణించిన వలపు నేస్తం ఈజిప్టు బిలియనీర్ మహమ్మద్ అబ్దుల్ మొనీమ్ ఫయాద్ ఇచ్చిందా అని కిందా మీదా పడ్డవారు లేకపోలేదు.
- తల్లి డయానా మీడియా వలలో చిక్కి ఎలా దుర్మరణం పాలైందో తెలిసిన తరువాత విలియమ్స్ మీడియాకు దూరంగా ఉన్నందున అతగాడి గురించి రాసేందుకేమీ లేదని పత్రికా వ్యాఖ్యాతలు నిట్టూర్పుతున్నారు. ఈ జంట బోరు కొట్టిస్తున్నదని కొందరు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
- గత బ్రిటీష్ రాజులు రవి అస్తమించని సామ్రాజ్యాధిపతులు. నేడు సాదాసీదా రాజుల మాదిరి స్థితి. ఐదవ కింగ్ జార్జి వివాహం 1893లో సెయింట్ జేమ్స్ పాలెస్‌లోని రాయల్ చాపెల్‌లో జరిగింది. అక్కడ కేవలం వంద మందికి మాత్రమే చోటుంది. అనేక మంది వివాహం ఇక్కడే జరిగింది.ఆరవ కింగ్ జార్జి వివాహం ఎలిజబెత్ రాణి తల్లితో జరిగింది. విక్టోరియా రాణి, ఆమె కుమార్తె వివాహం కూడా అక్కడే. కన్నాట్ రాకుమారి వివాహం అలెగ్జాండర్ రామ్‌సేతో 1919లో వెస్ట్‌మినిస్టర్ అబేలో జరిగింది. ఆరువందల యాభై సంవత్సరాల బ్రిటీష్ రాజరిక చరిత్రలో అక్కడ జరిగిన తొలి వివాహం అది. ప్రిన్స్ హెన్రీ వివాహ సమయంలో వధువు తండ్రి ఆకస్మికంగా మరణించటంతో 1935లో బకింగ్ హాం పాలెస్‌లోని ఒక ప్రయివేట్ చాపెల్‌లో వివాహం జరిగింది. చార్లెస్, డయానా వివాహం సంప్రదాయానికి భిన్నంగా 1981లో సెంట్‌పాల్స్ కెథడ్రల్‌లో జరిగింది.
- విలియం - కాటే వివాహం సందర్భంగా నిరసనలు ఎదురవుతాయనే అంచనాతో స్కాట్‌లాండ్ యార్డ్ పోలీసులు దేశవ్యాపితంగా ముందస్తు అరెస్టులకు సిద్ధం అవుతున్నారు. అయితే అలా అరెస్టు చేసినపుడు అల్లర్లు, విచ్ఛిన్నానికి కుట్ర చేసినట్లు పోలీసులు రుజువులు చూపవలసి ఉంటుంది. వివాహం జరిగే ప్రాంతానికి సమీపంలో తమ నిరసన ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని 'ముస్లిమ్స్ ఎగైనెస్ట్ క్రూసేడ్స్, అల్ ముహజిరౌన్' చేసుకున్న దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. వారికి అనుమతిస్తే పోటీగా తాము ప్రదర్శనలు జరుపుతామని ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ అనే సంస్థ ప్రకటించింది.
- స్కాట్‌లాండ్ యార్డ్ (బ్రిటీష్ పోలీసు) చరిత్రలో ఇదొక పెద్ద సంఘటనగా మిగిలిపోనున్నది. దాదాపు 50 మంది దేశాధినేతలు హాజరు కావచ్చని భావిస్తున్నారు. ఈ ఏర్పాట్లకు ఐదువేల మంది సిబ్బందిని నియమిస్తారు. అనుమానం ఉన్నా లేకున్నా తనిఖీ చేసే చట్టాన్ని ఈ సందర్భంగా వినియోగించుకుంటారు. గతేడాది జరిగిన విశ్వవిద్యాలయ ఫీజుల పెంపుదల ఉద్యమం, ఇతర కార్మిక పోరాటాలలో చురుకుగా పాల్గొన్నవారి వివరాలను ఇప్పటికే పోలీసులు తమ వద్ద సిద్ధం చేసుకున్నారు. ఈ ఉద్యమాలలో అరెస్టయిన వారిలో 60 మంది వెస్ట్‌మినిస్టర్ నగరంలో అడుగుపెట్టటానికి వీల్లేదని పోలీసులు ప్రకటించారు. కనిపిస్తే అరెస్టు చేస్తారు.

ఫిలిఫ్ జంట



కథ

మన్నెంలో...

- శాంతిశ్రీ

'అబ్బ ఎంత అందంగా ఉంది ప్రకృతి!' అనుకోకుండా ఉండలేకపోయింది దివ్య. "ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీలో.. ఊపిరాడక, రణగొణ ధ్వనుల మధ్య కాలేజీకి వెళ్లిరావడం తప్ప.. ఇలా ఏ ప్రాంతాలనైనా సందర్శిస్తే కదా! అందుకే కవులు ప్రకృతిని అంత బాగా వర్ణించగలిగారు. ఇన్నాళ్లూ అవన్నీ కల్పితాలనుకునేదాన్ని. అది ఎంత తప్పో ఇప్పుడర్థమవుతోంది. ఇన్నాళ్లూ వీటిని ఎంత మిస్సయ్యానో" అనుకుంటూనే.. ప్రకృతి అందాలకు పరవశించిపోయింది దివ్య.

దివ్య తన మిత్రబృందంతో కలిసి అరకు ట్రిప్ వేసింది. దివ్య, రమ్య, రేష్మా, చందన, ధీర, సుస్మిత, సుహాసితో పాటు దివ్య తమ్ముడు అరుణ్, చందన తమ్ముడు నరేంద్ర ఉన్నారు. వీరంతా హైస్కూల్ నుండి స్నేహితులు. రమ్య, సుహాసి ఎంబిబిఎస్ చేశారు. మిగిలినవారంతా ఇంజనీరింగ్ పూర్తిచేశారు. 'అందరం సరదాగా ఎక్కడికైనా వెళ్దామా?' అనుకుని.. సుదీర్ఘ చర్చలనంతరం 'అరకు' వెళ్లాలని నిర్ణయించుకున్నారు.

రైలెక్కి ఎక్కగానే కిటికీ పక్కసీట్లు సంపాదించి, సర్దుకుని కూర్చున్నారు. అందరూ తదేక దీక్షతో బయటకే చూస్తున్నారు. 'అదిగో అక్కడ చూడు ఎంత బాగుందో..' 'ఇదిగో ఇటుపక్క చూడు ఆ కొండ మీద నుండి నీళ్లు సన్నగా ధారలాగా పడుతున్నాయి..' 'వర్షం పడితే.. భలే మజా..' అంది రమ్య. 'ఆహా.. సూపర్..' అన్నారు మిగిలినవారు. అబ్బా! ఆ పసుపుపచ్చని పూలు ఎంత బాగున్నాయో...' అంది ధీర. 'అవును..వాటిని వలిసిపూలు అంటారట.. మా మేనత్త చెప్పింది' అందుకుంది దివ్య. ఈలోపు గుహలోకి ప్రవేశించింది రైలు.. అంతా చీకటి... నిశ్శబ్దం. భయంతో మౌనంగా కూర్చున్నారు. అలా రెండు మూడు గుహలు దాటాక మామూలయ్యారు. అరుణ్ ఎన్ని గుహలో లెక్కపెడుతున్నాడు.

రైలు ఆగింది. అక్కడికి కొంచెం దూరంలోనే బొర్రా గుహలు. అక్కడకు జీపులో వెళ్లారు. అక్కడ కోతులు విహారానికి వచ్చిన వారి చేతుల్లో నుండి కాయలు, కవర్లు లాగేసుకుంటున్నాయి. వాటి హడావిడి చూసి.. అక్కడ టిఫిన్ చేద్దామన్న ఆలోచన విరమించుకున్నారు. గుహ లోపలికి వెళ్తున్నకొద్దీ ఆశ్చర్యానుభూతులకు అవధులు లేకుండా ఉంది. అలా ఆస్వాదిస్తుండగా.. 'ఆలస్యమైతే అరకువ్యాలీకి వెళ్లే బస్సులు దొరకవు' అని ఎవరో అంటుంటే.. వీళ్లూ హడావిడిగా బయటపడి అరకు వెళ్లే బస్సులు ఆగే ప్రదేశానికి వెళ్లారు. అక్కడ చిన్న బడ్డీ కొట్టుంది. అతన్ని అడిగితే ఇంకా బస్సు రావడానికి అరగంట పడుతుందన్నాడు. సరే ఈలోపు తిండి కార్యక్రమం ముగిస్తే మంచిదనుకున్నారు. తమతోపాటు తెచ్చుకున్న పులిహోర లాగించేశారు. దాంతో అప్పటివరకూ దంచేస్తున్న ఆకలి చల్లారినట్లన్పించింది. ఈలోపు బస్సు వచ్చింది. అందరూ బస్సెక్కి మళ్లీ కిటికీల పక్కనే సర్దుకున్నారు. డ్రైవర్, కండక్టర్ టీ తాగి పదినిమిషాల్లో వచ్చారు. బస్సు బయల్దేరింది. పైకెళుతున్న కొద్దీ అరుణ్, నరేంద్ర బాగా ఎంజాయ్ చేస్తున్నారు. మలుపుల్లో మాత్రం అమ్మాయిలు 'కెవ్వ్'మంటూ కేకలు.. బస్సులో మిగిలిన వాళ్లు వీళ్లని ఆశ్చర్యంగా చూసి నవ్వుకొంటున్నారు. ఈలోపు పెద్దగా వర్షం మొదలైంది. అంతే భయం సంగతే మర్చిపోయారు. అందరూ ప్రకృతిలో లీనమైపోయారు. కిటికీ పక్కనే మేఘాలు చేతికందే ఎత్తులో ఉన్న అనుభూతి. రమ్య అయితే మరీ. అందులో లీనమైపోయింది. అందరికీ ఆ వాతావరణం.. ప్రయాణం బాగా నచ్చాయి.

ఇంతలో డ్రైవర్ బస్సు ఆపాడు. 'బయట చూస్తే కనుచూపుమేరలో ఇళ్లున్న జాడ లేదు. 'మరి ఈ దిగేవాళ్లు ఎక్కడ ఉంటారు?' అనుకోకుండా ఉండలేకపోయింది రమ్య. అప్పుడు బస్సులోకి పరికించింది. అప్పటివరకూ బస్సులో వారిని అంత పరిశీలనగా చూడలేదేమో.. వారి వేష, భాషలు ఎంత దయనీయ పరిస్థితిలో జీవిస్తున్నారో తెలియజేస్తున్నాయి. అంతేకాదు వారి చేతుల్లో చాపలు చుట్టచుట్టి ఉన్నాయి. వాటిని ఎలా అల్లారో కూడా అర్థం కావడం లేదు. కొంతమంది చేతుల్లో..తాటాకు సంచులున్నాయి. వాటిల్లో తేనె తుట్టలు పెట్టి ఉన్నాయి. ఆడవాళ్లు కూడా మగవాళ్లు కట్టుకున్నట్లు మడాలకు పైకి లుంగీల్లా కట్టుకున్నారు. దాన్నే పైన జాకెట్‌లాగా భలేగా చుట్టారు. భుజాలు తప్ప ఏమీ ఎబ్బెట్టుగా లేదు వారి కట్టు. చాలా ఆశ్చర్యమనిపించింది వాళ్లకు. ఎంతచూసినా ఎలా కట్టారో?.. ఎక్కడ మొదలు పెట్టారో అస్సలు అర్థమేకాలేదు. చిన్నప్పుడు టవల్‌తో గౌనుమీద పైట వేసుకోవడం గుర్తుకొచ్చి ఒక్కసారి నవ్వుకుంది దివ్య.

ఇంతలో బస్సు మళ్లీ బయల్దేరింది. కిటికీలో నుంచి వంగి చూసింది రమ్య. దారి కూడా లేదు. ఈ చీకట్లో.. ఈ చెట్లూ పుట్టల మధ్య వెళ్లడం ఎంత కష్టమో కదా! కాలేజీకి బస్సులో వెళ్లడానికి ఒకోసారి మారాం చేసి, నాన్నను తీసికెళ్లమన్న విషయం గుర్తుకొచ్చి చిన్నతనం అనిపించింది. ఆలోచిస్తూ కిటికీలోంచి చూస్తుంటే పెద్ద పెద్ద సరుగుడు చెట్లకు తమలపాకు చెట్లని పోలినవి అల్లుకున్నాయి. వాటికి నల్లటి కాయలు గుత్తులు గుత్తులగా ఉన్నాయి. తను చదివింది సైన్స్ సబ్జెక్టు కాబట్టి వెంటనే అవి మిరియాల చెట్లని గుర్తు పట్టింది. ఆ చెట్ల పొందిక చాలా అద్భుతంగా అనిపించింది. చెయ్యి తిరిగిన చిత్రకారుడు చిత్రించినట్లున్నాయి. అందరూ ఆ ఆహ్లాద వాతావరణంలో లీనమై ఎవరికి వారే మనస్సుతో మాట్లాడుకుంటున్నారు.

అలా ప్రకృతి అందాలన్నీ ఆస్వాదిస్తూ వారంతా సాయంత్రం ఆరు గంటలకు అరకువ్యాలీకి చేరారు. ముందుగానే దివ్య వాళ్ల మామయ్య బుక్ చేసిన క్వార్టర్స్‌కు తీసికెళ్లడానికి అక్కడకు ఇద్దరు వ్యక్తులు వీరికోసం ఎదురుచూస్తున్నారు. వీరిని చూడగానే దివ్య నవ్వుతూ 'మీరూ..' అనగానే.. 'మీరు వస్తున్నట్లు సుధాకర్‌రావు గారు చెప్పారండీ...' అంటూ వాళ్లను పరిచయం చేసుకున్నారు. వెంటనే అందరూ క్వార్టర్స్‌కు వెళ్లారు. అక్కడ ఏర్పాట్లు చూసి అందరూ అవాక్కయ్యారు. ఇప్పటివరకూ బస్సులోనే ఆనందించామను కున్నారు. ఈ క్వార్టర్స్ ఇంకా బాగున్నాయి. పైకి చెక్క మెట్లు.. చెక్కలతో గోడలు.. జమ్ముతో కప్పిన పైకప్పు.. భలే అద్భుతంగా అనిపించాయి. 'ఏమిటిలా ఎత్తులో ఉన్నాయి?'

అడిగారు. 'పులులు అవీ వస్తాయండీ.. అందుకనీ.. ఇలాంటి ఏర్పాటు..' అన్నారు వాళ్లు. అంతే అందరూ ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. సుహాసి, సుస్మిత అయితే వణికిపోతూ ఒకర్నొకరు పట్టుకున్నారు. 'ఏం భయంలేదు.. సామాన్యంగా రావు. ఒకవేళ వస్తే రక్షణ కోసమే ఈ ఏర్పాటు' అన్నారు వాళ్లు.. 'ఆ పక్కగదిలోనే మేమూ ఉంటాం. ఈ రాత్రికి హాయిగా పడుకోండి.. రేపు ఉదయం అన్నీ చూపిస్తాం' అంటూ దివ్యకు ఒక బ్యాగ్ అందించారు. 'ఏమిటిది?' అడిగింది దివ్య. 'ఇదే ఈ పూటకి మీ ఆహారం..' అన్నారు వాళ్లు. 'మరి మీరు..' అడిగింది రమ్య. 'చాలా థ్యాంక్సండీ.. మాకూ ఉన్నాయి...' అంటూ వాళ్ల ఫోన్ నెంబర్లు ఇచ్చి, వెళ్లిపోయారు.

రెండు రూములు కలిపి పక్కపక్కనే ఏర్పాటు చేసి ఉన్నాయి.. మగపిల్లలిద్దర్నీ భోజనం చేసి వేరే రూంలోకి వెళ్లి పడుకోమన్నారు. ఆడపిల్లలందరూ రెండు రూముల్లో పడుకున్నారు. రమ్య మంచం మీద పడుకుని కిటికీలోంచి బయటకు చూసింది. ఆకాశంలో చందమామ కిటికీ పక్కనే ఉండి తొంగి చూస్తున్నట్లనిపించింది. మనస్సు అంతా పరవశించిపోయింది. ఈ ప్రకృతి ఒడిలో తేలిపోతున్న అనుభూతి కలిగింది. అలా చూస్తూ చూస్తూ నిద్రలోకి జారిపోయింది రమ్య. మిగిలిన వాళ్లందరూ ఎప్పుడో నిద్రపోయారు..

◆◆◆

తెల్లారి అందరూ కలిసి బయల్దేరబోతుంటే.. చందనకు ఒళ్లు కాలిపోతోంది. వెంటనే రమ్య టెంపరేచర్ చూసింది. 103 డిగ్రీలుంది. 'అరే.. ఏంటి దీనికి ఇంత సడన్‌గా జ్వరం వచ్చింది..?' అనుకుని తన దగ్గరున్న టాబ్లెట్ ఒకటి వేసింది. విపరీతంగా వణికి పోతుంది. రెండు దుప్పట్లతో పాటు రగ్గు కూడా కప్పారు. అప్పుడు కాస్తంత వణుకు తగ్గింది. దివ్య బంధువుల తాలూకు వాళ్లు వచ్చారు. 'ఇక్కడ దగ్గరలో ఏదైనా ఆసుపత్రి ఉందా?' అడిగింది రమ్య.

'అబ్బే లేదండీ.. ఆసుపత్రికి వెళ్లాలంటే మళ్లీ మీరు విశాఖ వెళ్లాల్సిందే...'

'మరి ఇక్కడ వాళ్లకు ఏదైనా అయితే?' ఆశ్చర్యంగా అడిగింది సుహాసి.

'జ్వరాలు అవీ వస్తే మీరు బస్సుదిగిన చోటుకు ఎలాగోలా మంచాలపై మోసుకెళ్తారు. ఆ తర్వాత బస్సులో వెళ్లాల్సిందే. ఈ దరిదాపుల్లో చిన్నవి రెండు ఆసుపత్రులున్నా.. అవి నామ్‌కే వాస్తే... అక్కడ సిబ్బందీ ఉండరు.. మందులూ ఉండవు...'

'ఒకవేళ ఏదైనా అత్యవసరం అయినా.. అదే గుండెపోటు లాంటివి వచ్చినా వీళ్ల పరిస్థితి ఇంతేనా?' చాలా ఆందోళనగా అడిగింది రమ్య.

'అంతేనమ్మా...! మీకు కొత్తగానీ.. ఇక్కడోళ్లందరికీ అలవాటైపోయింది. దేవుడి దయ ఉంటే బతుకుతాం.. లేకపోతే పోతాం.. అన్న నమ్మకంతో జీవిస్తున్నాం...' అన్నారు వాళ్లు..

కింద వాచ్‌మెన్ దగ్గర కొంచెం వేడినీళ్లు

దొరుకుతాయేమో చూసొస్తా అంటూ దివ్య వెళ్లింది.

ఆ ఇంటిని చూశాక 'అది నివాసమేనా?' అనిపించింది. ఆ ఇల్లు వారి ఆర్థిక దుస్థితికి అద్దంపడుతుంది. పట్టుమని రెండు జతల బట్టలు కూడా ఉన్నట్లు కనిపించలేదు.. కూరగాయలూ, బియ్యం వంటివి ఎంత వెతికినా కనిపించలా.. అసలు సామాను కూడా పెద్దగా లేదు. నీళ్ల కాయాలంటే పొయ్యి వెలిగించాల్సిందే.. అది వెంటనే జరిగే పనికాదని..అడగడం కూడా భావ్యం కాదని.. వెనుదిరిగింది దివ్య.

తను చూసిన దృశ్యాన్ని చెప్పగానే రమ్య ఆశ్చర్యపోయింది.

'వీళ్లందరికీ ఓటు హక్కుందా?' ఆశ్చర్యంగా అడిగింది సుస్మిత. 'ఆ.. ఉందమ్మా... అప్పుడే మా వంక పెద్దోళ్లు ఓపాలి తొంగి చూస్తారు' అప్పుడే అక్కడకొచ్చిన వాచ్‌మెన్ కలుగజేసుకుని అన్నాడు.

'అదేంటి తాతా! మీ అందరి ఓట్లు వేయించుకుంటూ ప్రభుత్వం మిమ్మల్ని అసలు పట్టించుకోవట్లేదా? అయినా మీరెందుకు ఊరుకుంటున్నారు?' అంది ధీర.

'ఏం చేత్తాం చెప్మి.. చెప్తి అలగే అంటారు.. మా పానాలు ఇలగే గాన్నో కలిసిపోనాల్సిందే...' అంటూ టవల్ దులుపుకుని..గొణుక్కుంటూ వెళ్లిపోయాడు..

రమ్య, సుహాసికి ఈ పరిస్థితి చాలా వింతగా అనిపించింది. కొంచెం తేరుకుని 'కనీసం ఒక్క ప్రైవేట్ డాక్టరైనా లేడా?' అని అడిగారు.

'భలే అడుగుతున్నారమ్మా! ఇంత దూరం.. ఇట్లాంటి చోట ఎవరైనా వచ్చి ఆసుపత్రి పెట్టి వైద్యం చేస్తారా? చెప్మి' ఆశ్చర్యపోతూ అన్నారు వాళ్లు.

'ఏం... ఎందుకు పెట్టకూడదు...?' ఆశ్చర్యంగా అడిగింది సుస్మిత.

'లాభం వత్తే కదా? వాళ్ల పిల్లలకు ఇక్కడ ఇస్కూల్ లేదు.. వాళ్లకు సౌకర్యంగా ఉండదు గదా?' అన్నారు.

రమ్యకు చాలా బాధేసింది. వెంటనే తమ ఫ్యామిలీ డాక్టరు.. భాస్కరరావు అంకుల్‌కు ఫోను చేసింది. పరిస్థితంతా వివరించి చందన జ్వర లక్షణాలన్నీ చెపుతూ.. 'తనకు మలేరియా ఏమో అని డౌట్‌గా ఉందంకుల్' అంది.

'వెంటనే మీరు బయల్దేరి వచ్చేయండి రమ్యా!.. అక్కడ అసలే విషజ్వరాలున్నాయి. నువ్వనుకున్నట్లు మలేరియా కాకపోవచ్చు. అయినా ఈ సీజన్‌లో అటువైపు వెళ్లమని ఎవరు చెప్పారమ్మా... క్విక్ మీరు వెంటనే రిటనవ్వండి...' అంటూ ఏవో జాగ్రత్తలు చెప్పారు డాక్టర్ భాస్కరరావు.

'అదేంటంకుల్ ఇక్కడ విషజ్వరాలున్నాయా?' ఏ ఛానల్‌లో రాలేదే? ఆశ్చర్యంగా అడిగింది రమ్య.

'అన్నీ ఛానల్స్‌లో చెపుతారా? అయినా ఇలాంటివి అస్సలు చెప్పరు. ఎందుకంటే ఇవి ఎవరు చూస్తారు? దీనివల్ల వాళ్లకు రేటింగేమీ పెరగదు కదా? వాళ్లకు లాభం ఏముంటుంది?' అన్నారు భాస్కరరావు.

'లాభం... లాభం.. ఆ మాట వింటుంటేనే ఒళ్లు మండిపోతుంది. ఇక్కడ ఒక్క హాస్పటలూ లేదు.. ప్రభుత్వం అస్సలు పట్టనట్లే ఉందంకుల్. కనీసం ఒక్క ప్రైవేట్ డాక్టరూ లేడు... సౌకర్యాలూ లేవు. డబ్బే ప్రధానమైపోయింది...' ఆవేశంగా అంది రమ్య.

'అక్కడకు ఎవరొస్తారమ్మా? ఇవాళా రేపు మెడిసిన్ కూడా చాలా తక్కువమంది చదువుతున్నారు. ఎంతో డబ్బు పోసి చదవాల్సి వస్తోంది. చదివాక ఆ డబ్బు ఎలా సంపాదించాలన్న యావ పెరిగిపోతోంది. లేకపోతే విదేశాలకు ఎగిరిపోతున్నారు... సరేలే ఇవన్నీ నువ్వు వచ్చాక తీరిగ్గా మాట్లాడుకుందాం.. ముందు మీరు బయల్దేరండి..' అంటూ ఫోన్ పెట్టేశారాయన.

విషయం అందరికీ చెప్పింది రమ్య.

'దీనికి పరిష్కారమే లేదా?' అంది సుహాసి.

'ఉంటుంది.. ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది. ప్రకృతి అందాల్ని ఆస్వాదించడానికి వచ్చే పెద్దమనుషులైనా ఒక్కసారి ఈ అడవిబిడ్డల గురించి ఆలోచిస్తే పరిస్థితి ఇలా ఉండేది కాదు. కానీ ఎవరో ఏదో చేస్తారని ఎదురు చూడకూడదు. అసలీ ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించడమే కాదు.. వీరికి కనీస వైద్య సౌకర్యాలైనా అందించేలా చూడాలి. అంతేకాదు మన వైద్యులకు కూడా ఇక్కడి ప్రజల ఆరోగ్యం పట్ల బాధ్యత ఉందని తెలియజెప్పాలి. ఒక వైద్యబృందాన్ని తక్షణం ఏర్పాటు చేసి ఈ విషజ్వరాలు తగ్గేవరకూ దాన్ని కొనసాగించేలా చేయాలి... అయినా ఇవన్నీ వెంటనే అయ్యేవి కాదు. ముందు మనం చందనను రక్షించుకుందాం.. పదండి.. అక్కడకు వెళ్లాక మన డాక్టర్ అంకుల్‌తో, ప్రొఫెసర్లతో కూడా మాట్లాడి ఏం చేస్తే బాగుంటుందో ఆలోచిద్దాం..' అని సాలోచనగా బ్యాగ్ తగిలించుకుని అడుగులేసింది రమ్య. అందరూ ఆమెను అనుసరించారు.

★

సంతోషంగా జీవించడం ఎలా?

సంతోషం అనేది మనిషి ధోరణిని బట్టి మారుతూ ఉంటుంది. ఒక్కొక్కరికి ఒక్కో విషయం సంతోషాన్నిస్తుంది. అయితే సంతోషం, సంతృప్తి అనేవి మానసిక స్థితులు. తగినంత దృష్టిని కేంద్రీకరించి కొంచెం కష్టపడితే దీనిని సాధించగలుగుతారు. అందం, వివేకం, తెలివి, విజయాలు, సంపద వంటివి మనిషికి సంతోషాన్ని తెచ్చిపెడతాయని చెప్పలేం. ఎందుకంటే ఎంతో సంపద, పేరు ప్రఖ్యాతులు, అందం ఉన్నా సంతోషంగా లేని వారు చాలామంది ఉంటారు. మరి సంతోషంగా జీవించడం ఎలాగో ఈ వారం చెప్పుకుందాం.

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

మనిషికి నాణ్యమైన జీవనవిధానాన్ని 'సైన్సు' సమకూరుస్తోంది. గత ఎనభై సంవత్సరాలుగా 'సంతోషంగా' జీవిస్తున్న వ్యక్తుల్ని, 'విచారం'తో బాధపడుతున్న మనుషులను శాస్త్రవేత్తలు పరిశీలిస్తూ వారిపై పరిశోధనలు చేస్తున్నారు.

కారణాలు

మనిషి సంతోషంగా ఉండడం లేదా విచారంగా ఉండడమనేదానికి సగం కారణం మనిషి జన్యువులు. ఇక సంపద, తెలివి, కోరిక, అందం, పెళ్లి, స్నేహం, దాతృత్వం, విశ్వాసం, వయసు వంటి అంశాలు మిగిలిన సగానికి కారణాలు అవుతాయి.

సంపద వల్ల మనిషికి స్టేటస్ పెరుగుతుంది. ఇది మనిషికి సంతోషాన్ని తెచ్చిపెడుతుంది. కానీ డబ్బుకి సంతోషానికి నడుమ గల అనుబంధం చాలా సంక్లిష్టమయినది. మధ్య తరగతి ప్రజల ఆదాయం గత 50 ఏళ్లలో పారిశ్రామిక దేశాల్లో బాగా అభివృద్ధి చెందింది. కానీ ఆదాయం పెరిగినట్లు వారి సంతోషం పెరగక, నిలకడగా ఉన్న చోటునే ఉండిపోయింది.

తెలివి... కోరిక

తెలివికి సంతోషానికి సంబంధం ఉండదు. తెలివైనవారు సాధారణంగా మంచి ఉద్యోగాలలో ఉండి కావలసినంత డబ్బు సంపాదించుకుంటూ ఉంటారు. అంత డబ్బు వస్తున్నప్పుడు సంతోషానికి కొదవ ఏమిటి? అని ప్రశ్నించవచ్చు. తెలివి, చురుకుదనం గలవారు ఎంత సంపాదిస్తున్నా తమ సమర్థతకు తగిన ఆదాయం రావడం లేదని చాలా మంది అసంతృప్తిగానే ఉంటారని పరిశోధకులు చెబుతున్నారు. కానీ సామాజిక తెలివితేటలు ఉన్నవారు సంతోషంగా ఉంటారు. వృత్తిపరంగా, విద్యాపరంగా తెలివి గలవారికి సంతోషానికి ఎటువంటి సంబంధం ఉండదని కూడా వివరిస్తుంటారు విశ్లేషకులు.

ఎంత సంపద ఉన్నా 'కోరిక' తీరని వారు సంతోషంగా ఉండలేరు. "తమ తెలివితేటలు, నైపుణ్యానికి గుర్తింపు రావాలనే" వీరి కోరిక తీరకపోవడం ఇందుకు కారణం. తమను యాజమాన్యం ప్రత్యేకంగా చూడాలని కోరుకుంటారు. అదీ నెరవేరకపోవడంతో వీరు సంతోషానికి దూరంగా ఉంటారు. ఇటువంటి వారికి ఆదాయం పెరగడం కన్నా కోరిక తీరితేనే ఎక్కువ సంతోషం కల్గుతుంది. కానీ ఒక కోరిక తీరేసరికి వీరికి పెద్ద కోరికల జాబితా తయారవుతుంది.

అందం.. పెళ్లి... స్నేహం

అందం, ఆకర్షణ కలవారు సంతోషంగా ఉంటారు. అయితే ఈ రెండు వారు సంతోషంగా జీవించేందుకు కొద్ది శాతం మాత్రమే ఉపయోగపడతాయి అంటున్నారు మనోశాస్త్రజ్ఞులు. "మనిషి ఆరోగ్యంగా ఉంటే అందం, ఆకర్షణ వస్తాయి. మరి వారి శరీరంలో రోగ నిరోధక శక్తి పటిష్టంగా ఉంటే వారు సంతోషంగా ఉండరా?" అని ప్రశ్నిస్తున్నారు సైకాలజిస్టులు. స్త్రీల విషయంలో అందం కన్నా వారి స్థూలకాయం వారిని విచారానికి గుర్తిచేస్తోందని మగవారిలో అనాకారిగా ఉన్నామనే బాధ వారిని సంతోషానికి దూరం చేస్తోందని చెబుతున్నారు.

స్నేహం మనుషులకు మంచి సంతోషాన్ని తెచ్చిపెడుతుంది. ఈ స్నేహబంధంతో మనుషుల్లో నైతికబలం పెరిగి సామూహికంగా ఎటువంటి పనినైనా చేయగల్గుతారు. మంచి స్నేహితులు దొరికితే మానసికంగా ఎంతో ఆటవిడుపుగా ఉండి సంతోషాన్ని పెంచుకోగల్గుతారు. ఒంటరిగా జీవించేవారికన్నా జంటగా జీవించే వారు ఎక్కువ సంతోషంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు నిర్వహించిన సర్వేలో తేలింది. పెళ్లితో అనుకూల భాగస్వామి లభిస్తే సంతోషం అధికమవుతుంది. ప్రతికూల భాగస్వామి వస్తే సమస్యలు కొనితెచ్చుకున్నట్లవుతుంది.

దాతృత్వం.. విశ్వాసం...వయసు

స్వార్థరహితంగా "ఇతరులకోసం తాము" అనుకునేవారు ఎక్కువ సంతోషంగా ఉంటారు. దాతృత్వం ఒకరిపట్ల ప్రదర్శించడం కన్నా ఎక్కువమంది పట్ల చూపించేవారు అధిక సంతోషంతో ఉంటారని శాస్త్రవేత్తలు ప్రయోగాల వల్ల తెలుసుకున్నారు.

చాలామందికి మతవిశ్వాసం వల్ల గొప్ప సంతోషం లభిస్తుందనేది ఒక పరిశీలన. మనిషి ఒత్తిడికి లోనయినప్పుడు, కష్టాల ఊబిలో చిక్కుకున్నప్పుడు, దుఃఖసాగరంలో మునిగిపోయినప్పుడు వారిని రక్షించేది మతపరమైన నమ్మకాలని భావిస్తారు.

ముదిమి వయసులో ఉన్నవారు ఎక్కువ సంతోషంగా ఉంటారు. ఎందుకంటే వారు వాస్తవిక దృక్పథంతో తాము సాధించగల లక్ష్యాలను మాత్రమే పెట్టుకుంటారు. అంతేకాదు ఆ వయసులో తమకు సంతోషం కల్గించే అంశాలపై మాత్రమే వారు దృష్టి నిలుపుతారు.

అందరూ ఆనందంగా...

ప్రతిఒక్కరూ సంతోషంగా జీవించాలంటే వారు అనుసరించాల్సిన కొన్ని పద్ధతులు తెలుసుకుందాం. అనుకూల దృక్పథం, అత్యాసకు పోకుండా ఉండడం, మంచి స్నేహితులను కలిగి ఉండడం, ఇతరులను అభినందించే నైజం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోగల్గడం, అప్పుడప్పుడు నవ్వుకోవడం అలవరుచుకోవాలి.

తాహతు తెలుసుకుని ప్రవర్తించడం, భావోద్రేకాలకు సులువుగా గురికాకుండా, జీవితాన్ని భారంగా కాక సంతోషంగా తీసుకుంటూ, నవ్వుతూ, నవ్విస్తూ, హాబీలను ఎవరి సహాయం లేకుండా అనుసరించుకోగలిగితే ప్రతి ఒక్కరూ తమ జీవితాలను సంతోషంగా గడపగలుగుతారు. సంతోషం సగం బలం. దానికి కుటుంబ వాతావరణం ఎంతో దోహదం చేస్తుంది. మన కష్టాలను, ఇబ్బందులను చూసుకుని నవ్వగల్గిన స్థితికి ఎదగడమే సంతోషంగా జీవించడం. ★



సింపుల్ సూతర్

కావలసిన పదార్థాలు

యాపిల్ - 3, క్యారెట్లు - 2

దోసకాయ - సగం, పంచదార - 2 స్పూన్లు

తయారుచేసే విధానం

యాపిల్, క్యారెట్, దోసకాయల పై తోలు తీసి విడివిడిగా జ్యూస్ తయారు చేయాలి. వీటన్నింటిని కలిపి పంచదార వేసి మిక్సీ వేసుకోవాలి. తాగేముందు ఐస్ ముక్కలు వేసుకుంటే చాలా బాగుంటుంది.

సమ్మర్ మ్యాజిక్

కావలసిన పదార్థాలు

ఖర్బూజా - 1, దానిమ్మ కాయ - 1

నిమ్మరసం - 1స్పూన్

ఐస్ ముక్కలు - సరిపడినన్ని

తయారు చేసే విధానం

ఖర్బూజా, దానిమ్మకాయల తొక్క తీసెయ్యాలి. వీటిని విడివిడిగా మిక్సీలో వేసి జ్యూస్ చేసుకోవాలి. దీనిలో నిమ్మరసం కలిపి ఐస్‌ముక్కలు వేసుకుని తాగేయడమే.

చాక్లెట్ సూప్లె

కావలసిన పదార్థాలు

కోడిగుడ్లు - 3, పంచదార - 1 కప్పు

పాలక్రీమ్ - పావుకిలో

చాక్లెట్ - 200 గ్రా

జిలాటిన్ - 1 1/2 స్పూన్

పాలు - పావులీటరు

కావలసిన పదార్థాలు

గుడ్లలోని తెల్లసొన విడిగా తియ్యాలి. పచ్చసొనలో పంచదార, పాలు వేసి బాగా గిలకొట్టాలి. మందపాటి గిన్నెలో కొద్దిగా నీళ్లు పోసి మరిగించాలి. గుడ్డు మిశ్రమం ఉన్న గిన్నెను అందులో పెట్టి ఆవిరిమీద చిక్కగా అయ్యేలా (సాస్‌లా) ఉడికించాలి. ఓచిన్న గిన్నెలో జిలాటిన్ పొడి వేసి అందులో కొద్దిగా నీళ్లు కలపాలి. దీన్ని ఉడికించిన గుడ్డు మిశ్రమంలో కలిపి చల్లారనివ్వాలి. మరో గిన్నెలో చాక్లెట్ వేసి కరగబెట్టాలి. దానికి క్రీమ్ కలిపి ఈ మిశ్రమాన్ని ఉడికించిన గుడ్డు మిశ్రమంలో పొయ్యాలి. ఇది చిక్కగా అయ్యాక ఫ్రిజ్‌లో పెట్టాలి. దీన్ని క్రీమ్ తో అలంకరించి వడ్డిస్తే పిల్లలు చాలా ఇష్టంగా తింటారు.



బనానా నాగ్

కావలసిన పదార్థాలు

అరటిపండు - 1

పంచదార - 2 టేబుల్ స్పూన్లు

పాలు - 1 కప్పు

వెనిల్లా ఎసెన్స్ - 2 చుక్కలు

తయారు చేసే విధానం

అరటిపండు, పంచదార, పాలు మిక్సీలో వెయ్యాలి. ఈ మిశ్రమానికి వెనిల్లా ఎసెన్స్ కలిపి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఎండన పడి వచ్చినవాళ్లకి ఓ గ్లాసు చల్లచల్లగా ఇవ్వండి. అంతే వారి అలసటంతా మటుమాయం అవుతుంది.





రెడ్ వండర్

కావలసిన పదార్థాలు

క్యారెట్ జ్యూస్ - 1 గ్లాసు

బీట్‌రూట్ జ్యూస్ - గ్లాసు

టమాటా జ్యూస్ - 1 గ్లాసు

నిమ్మ ఉప్పు - చిటికెడు

మిరియాల పొడి - అరస్పూన్

తయారు చేసే విధానం

క్యారెట్, బీట్‌రూట్, టమాటా లను విడివిడిగా జ్యూస్ చేసుకోవాలి. తర్వాత వీటన్నింటిని కలపాలి. ఈ మిశ్రమానికి నిమ్మఉప్పు, మిరియాల పొడి కలిపి రెండు నిమిషాలు మిక్సీలో వెయ్యాలి. అంతే కలర్‌ఫుల్ రెడ్ వండర్ రెడీ.

పదాలు ఎక్కడ దాగున్నాయోచ్!

ACORDEÓN
ALEGRÍA
BAILAR
BAILES
BAJO
BANDERA
BLANCO
BURRITO
CELEBRACIÓN
COLORES RADIANTES
COMIDA
COSAS TÍPICAS
FIESTA
GLOBOS
GUITARRA
MARACAS
MÉXICO
MÚSICA
A
UEBLA
RISA
ROJO
SOMBRERO
VERDE
ÁGUILA

C	E	L	E	B	R	A	C	I	Ó	N	M
K	P	K	É	B	A	B	O	M	M	M	U
F	I	É	J	A	U	J	L	S	C	É	K
B	Ñ	W	É	L	C	R	O	A	V	X	S
B	A	I	L	E	S	M	R	C	N	I	O
U	T	O	P	G	B	O	E	I	E	C	B
J	A	M	U	R	G	J	S	P	T	O	O
M	E	A	E	Í	B	O	R	Í	T	O	L
A	I	R	B	A	R	R	A	T	I	U	G
J	O	A	L	Ñ	X	R	D	S	N	A	V
D	K	C	A	R	A	L	I	A	B	L	E
Ó	B	A	N	D	E	R	A	S	Y	I	R
M	Ú	S	I	C	Á	Ú	N	O	A	U	D
X	R	M	J	W	S	K	T	C	M	G	E
H	O	A	C	O	R	D	E	Ó	N	Á	W
C	X	L	O	M	A	T	S	E	I	F	É

నేస్తాలూ.. ఇక్కడ బోలెడన్ని అక్షరాలున్నాయా! వాటిలో కొన్ని దేశాలు, పట్టణాల పేర్లు దాక్కున్నాయి. వీటన్నింటినీ మీరు వెతికి పట్టుకోవాలి. ఇవి అడ్డంగా, నిలువుగా, వంకరగా... ఎలాగైనా ఉండొచ్చు. అవి ఎక్కడున్నాయో వెతికి సున్నా చుట్టేయండి. ఎంత త్వరగా పట్టుకుంటే అంత గొప్ప. మరి త్వరగా మొదలెట్టండి!

ఏవి ఎన్నున్నాయో చెప్తారా...!

పిల్లలూ... కింది బొమ్మలో కొన్ని చతురస్రాలు, త్రిభుజాలు ఉన్నాయి. ఏవి ఎన్నున్నాయో లెక్కించి చెప్పండి.



విహంగం

కొక్కిరాయి వేషాలు

హాయ్ చిన్నారులూ... మీరెప్పుడైనా గుడ్డి కొక్కిరాయి పేరు విన్నారా? ఇవాళ మనం చెప్పుకోబోయేది దానిగురించే. ఇది సుమారు ఇళ్లలో పెంచుకునే కోడిపెట్టంత ఉంటుంది. ఇది నేలమీద ఉన్నప్పుడు ఒక రంగులో, గాలిలో ఎగిరేటప్పుడు ఒక రంగులో కనిపిస్తుంది. మామూలు సమయంలో ఈ పక్షి ఏమంత అందంగా ఉండదు. కానీ గుడ్లు పెట్టే సమయంలో తలమీద తురాయి, వీపుమీద మెరిసే ఈకలతో చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఈ పక్షి పగలు నీటి చెలమల్లో చెక్కర్లు కొట్టినా సాయంత్రమయ్యేసరికి చెట్టు మీదికి చేరుతుంది. దీని ఆహారం ఏమిటనుకున్నారు?! నీళ్లలో ఉండే కప్పలు, చేపలు, పీతలు. ఇది ఆహారం సంపాదించడానికి ఎన్ని వేషాలు వేస్తుందో! చూస్తే భలే తమాషాగా ఉంటుంది. అప్పటి వరకు నీళ్లలో నిద్రపోతున్నట్లు కనిపిస్తుంది. దగ్గరలోకి ఏదైనా ఆహారం రాగానే చప్పుడు చేయకుండా మెడను సాగదీసి చటుక్కున పట్టేసుకుంటుంది. ఇది ప్రతి సంవత్సరం ఒకే చెట్టుపైన తన గూటిని కట్టుకుంటుంది. తడవకి మూడు నుండి ఐదు గుడ్లను పెడుతుంది. ఇవి లేత ఆకుపచ్చ కలిసిన నీలిరంగులో ఉంటాయి. ఎంచక్కా కొక్కిరాయిని అదిలించకుండా ఉంటే మనకు మచ్చికౌతుంది కూడా.





ఎవరి భాగం ఎంత?

ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. వాళ్ల దగ్గర 3,500 రూపాయలు ఉన్నాయి. ఆ డబ్బులను వారు ఇలా పంచుకున్నారు. మొదటి వాడు రెండవ వాడి కన్నా రెట్టింపు డబ్బులు తీసుకున్నాడు. మూడవ వాడు రెండవ వాడు తీసుకున్న వాటిలో సగమే తీసుకున్నాడు. ఇంతకీ వారు ముగ్గురూ ఎంతెంత పంచుకున్నారు?

ఎలా పంచాలి?

12 మంది పిల్లలున్నారు. వారి దగ్గర 7 జామకాయలున్నాయి. వాటిని వారందరూ సమానంగా పంచుకోవాలి. అయితే జామకాయని నాలుగు కంటే ఎక్కువ ముక్కలు చేయకూడదు. ఎలా పంచుకోవాలి?



ఫొటో ఫ్రేమ్ కావాలా...

చేసేద్దాం



ఫ్రెండ్స్... స్కూళ్లకి వేసవి సెలవలిచ్చేశారు కదా! ఇక స్కూలుకెళ్లడానికి టైమయిపోతుందని కంగారు పడాల్సిన పనిలేదు. ఎంచక్కా ఆడుకోవచ్చు. అయితే ఎంత సేపు ఆటలాడినా ఇంకా బోలెడు టైముంటుంది కదా. ఆ సమయంలో ఏం చేస్తారు? పోనీ ఓ పనిచేస్తే... ఫొటో ఫ్రేం తయారుచేస్తారా? ఇది చేయడం కష్టమేమీ కాదు. ఎక్కువ సమయం కూడా పట్టదు. చాలా సింపుల్. మనకి ఇంట్లో దొరికే వస్తువులతోనే తయారు చేసుకోవచ్చు.

ఏమేం కావాలంటే...

ఐస్‌క్రీమ్ పుల్లలు - 15, ఫెవికాల్, మీకు ఇష్టమైన రంగులు, సన్నటి వైరు, ఏదైనా ఒక ఫొటో.

ఎలా చేయాలంటే...



ముందు ఐస్‌క్రీమ్ పుల్లలకి మీకు నచ్చిన రంగు వేసి ఆరబెట్టాలి. ఇప్పుడు వాటిలో రెండు ఐస్‌క్రీమ్ పుల్లల్ని నిలువుగా పెట్టి వాటి చివర్ల ఫెవికాల్ రాయాలి (అంటే ఆ పుల్లల మీద అడ్డంగా మరో ఐస్‌క్రీమ్ పుల్ల పెట్టడానికి వీలుగా అన్నమాట). వాటిపై నాలుగు ఐస్‌క్రీమ్ పుల్లల్ని పక్కపక్కగా అడ్డంగా పెట్టాలి. వాటి చివర్ల ఫెవికాల్ రాసి మరో రెండు పుల్లల్ని నిలువుగా పెట్టాలి. దీన్ని ఓ ఐదు నిమిషాలు కదిలించకుండా ఉంటే ఆరిపోతుంది. అప్పుడు దానిపైన మీకిష్టమైన ఫొటో పెట్టి దానిపైన చివర్లలో ఫెవికాల్ రాయాలి. తర్వాత రెండు పుల్లలు అడ్డంగా, మరో రెండు పుల్లలు నిలువుగా పెట్టండి. అంతే చక్కటి ఫొటోఫ్రేమ్ రెడీ. ఒక్క విషయం గుర్తుంచుకోండే. పుల్లపై పుల్ల పెట్టిన ప్రతిసారీ ఫెవికాల్ రాయడం మర్చిపోవద్దు. ఫొటోలో చూపించినట్లు దీనికి పైన చిన్న వైరు చుట్టుకుంటే ఎంచక్కా గోడకు తగిలించుకోవచ్చు. ఇంకా మీ నేస్తాలకు బహుమతిగా కూడా ఇచ్చి చూడండి ఎంత ఆనందపడతారో. అయితే దీన్ని ఎవరికైతే బహూకరించాలనుకుంటారో వారి ఫొటో మాత్రమే అందులో పెట్టాలి.



చుక్కలు కలిపేద్దాం

ఫ్రెండ్స్! ఇక్కడ చుక్కల్లో ఏముందో చెప్పగలరా. ఏంటి, తెలీడంలేదా! మరి అదేంటో తెలియాలంటే 1 నుంచి 46 వరకు చుక్కలు కలిపేయాల్సిందే!





నాలుగుతో ఎనిమిది ఎలా?

హలో పిల్లలూ... ఇక్కడ నాలుగు చతురస్రాలు ఉన్నాయి. మీరేం చేయాలంటే, ఐదు పుల్లలు కదిలించి వేరే ఎక్కడైనా పెట్టి ఎనిమిది చతురస్రాలను చేయాలి. అయితే కదిలించిన పుల్లలన్నింటిని వాడాలన్న రూలేం లేదు. వాటిలో మీకు అవసరమైన వాటి వరకే ఉపయోగించుకోవచ్చు.

జవాబులు

నాలుగుతో ఎనిమిది ఎలా?



ఎవరి దగ్గర ఎంత? : మొదటి వాడు 2000 రూపాయలు, రెండవ వాడు 1000 రూపాయలు, మూడవ వాడు 500 రూపాయలు తీసుకున్నారు..

ఎలా పంచాలి?: మొదట మూడు జామ కాయలను నాలుగు ముక్కలను చేసి 12 మందికి 12ముక్కలు ఇవ్వాలి. మిగిలిన నాలుగు కాయలలో ప్రతి కాయని 3 ముక్కలు చేసి 12 మందికి పంచాలి.

ఏవి ఎన్ని?: త్రిభుజాలు -24, చతురస్రాలు - 24.

మాటల కోట - 49

రూపకల్పన : కర్లపాలెం

1			■	■	■	2		3
	■	■	4	5	6	■	■	
	■	■	7			■	■	
8	9	10		■	11	12	13	■
■	14		■	■	■	15		■
■	16		17	■	18			19
20	■	■	21	22		■	■	
	■	■	23			■	■	
24			■	■	■	25		

నిలువు :

1. చిరంజీవి ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే (4)
4. ..... అయితే రోకలి మింగమని సామెత (3)
6. వార్తల్లో నలుగుతున్న కుప్పం విశ్వవిద్యాలయం (3)
9. రచయితల పని (3)
10. బుడుగు 'గారిగా' అన్నాడంటే మనం .... అన్నట్లు (3)
12. రుచికోసం కూరల్లో వేసేది (3)
13. సొరకాయనే ఇలా కూడా అంటారు (3)
17. 'అనగనగ .... అతిశయిల్లుచు' అన్నాడు వేమన (3)
18. నూనె (3)
19. జాతర (4)
20. '.... లో పుడకలా వీడెవడ్రా బాబూ! (3)
22. తరిగిపోవడాన్నే ఇలా పొట్టిగా (2)

అడ్డం :

1. కవిత్రయములో ఒకరు (3)
2. అనగనగా ఒక పప్పుధాన్యం (3)
4. కూనలమ్మ పదాల కర్త (3)
7. తడబడిన 'కు కవి' (3)
8. తిరిగే రాయి. పూర్వం గ్రైండర్‌కి బదులుగా వాడేవారు (4)
11. అటునుండి నాలుగు కోసుల దూరం (3)
14. చిన్న మట్టిపాత్ర. ఇందులో కూరలు వండుతారు (2)
15. పదును (2)
16. పెద్ద ఢంకా (3)
18. ఏడుకొండల వాడు (4)
21. గడిచినదంతా... (3)
23. త్రిమూర్తులు ఎంతమంది? (3)
24. హడావుడి పడే ఆస్ట్రేలియా జాతీయ జంతువు (3)
25. ఒక్క అమ్మాయి ఉంటే కూతురు. అంతకంటే ఎక్కువమంది వుంటే... (3)

మాటలకోట - 48 జవాబు

■	1 యు	2 రే	3 కా	■	4 అం	5 బ	రం	■
6 జా	■	7 ఖ	ర	■	8 జ	లం	■	9 రా
10 న	క్క	■	11 ము	క	నా	■	12 నా	రా
కి	■	13 మం	■	■	14 దే	15 శం	■	జు
■	16 ము	ద	17 చం	■	18 వి	క	లం	■
19 నం	■	20 సం	ద్ర	21 ము	■	లు	■	22 రో
23 డూ	డూ	■	24 గ్ర	క్కు	25 న	■	26 ఆ	శ
రి	■	27 నే	హ	■	28 గ	29 తి	■	య్య
■	30 చ	ర	ణం	■	31 రం	జా	ను	■

దెబ్బకు దెబ్బ

చాలా కాలం క్రితం నల్లమల అడవుల్లో జంతువులన్నీ ఎంతో సామరస్యంగా కలిసి మెలిసి ఉండేవి.

అదే అడవిలో ఓ నక్క, ఒక ఒంటె కూడా ఉండేవి. ఒంటె అడవిలో ఎత్తైన చెట్ల ఆకుల్ని, పండ్లను తింటుండేది. జిత్తులమారి నక్క పొదల మాటున, చెట్లమాటున నక్కి చిన్న చిన్న జంతువులను చంపి తింటూ కాలం గడిపేది.

ఒక రోజు నక్క, చెట్టుమీద కూర్చుని కబుర్లు చెప్పకుంటున్న పిట్టల మాటలు వింది. అడవి పక్కన ఉన్న నదిని దాటితే, అక్కడ చక్కని చెరకుతోట ఉందని, అందులోని చెరకుగడలు చాలా తియ్యగా, పుట్టతేనె కంటే రుచిగా ఉన్నాయని మాట్లాడుకుంటున్నాయి. ఆ మాటలు విన్నప్పటి నుండి, ఎలాగైనా ఆ తోటలోకి వెళ్లాలని, తనివితీరా చెరకుగడల్ని తినాలని దాని మనసు ఉవ్విళ్లూరసాగింది. అయితే ఆ తోటలోకి వెళ్లాలంటే అడవి మధ్యలో ఉన్న నదిని దాటాలి. నక్క బాగా ఆలోచించింది. దానికి ఒంటె గుర్తుకొచ్చింది. వెంటనే నక్క ఒంటె దగ్గరకు వెళ్లింది.

"ఒంటె బావా! ఎలా వున్నావు? ఈ మధ్య చాలా చిక్కినట్లున్నావే?" అని నవ్వుతూ పలకరించింది.

ఒంటె నక్క వైపు అదోలా చూస్తూ "ఊరకరారు మహానుభావులు. నువ్వు ఎందుకొచ్చావో చెప్పు" అంది.

"బావా! చల్లకొచ్చి ముంత దాచడమెందుకు? ఉన్న విషయం చెబుతాను. మన అడవికి అటువైపున ఓ చెరకు తోట ఉంది. ఆ తోటలోని చెరకులు చాలా తియ్యగా ఉన్నాయని పిట్టలు మాట్లాడుకుంటుంటే విన్నాను. అప్పటి నుండి వాటిని తినాలని మనసు తహతహలాడుతోంది. అయితే ఆ తోటకు వెళ్లాలంటే నదిని దాటాలి. అది నాకు సాధ్యం కాదు. నువ్వు సహాయం చేస్తే మనిద్దరం వెళ్లి కడుపునిండా తిని వద్దాం" అంది.

ఒంటెకూ చెరకు గడలంటే ఇష్టమే. నక్క ఆ విషయం ఎత్తగానే దానికీ నోట్లో నీళ్లూరాయి. వెంటనే సరేనంది. మరుక్షణం నక్క, ఒంటె కబుర్లు చెప్పకుంటూ ఉత్సాహంగా నది ఒడ్డుకు వచ్చాయి.

"బావా! నేను నీ వీపు మీద కూర్చుంటాను. నువ్వు నదిని దాటు" అంటూ నక్క ఒంటె వీపు మీద కూర్చుంది.

ఒంటె మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ నది దాటింది. ఇద్దరూ చెరకు తోటలో కాలు పెట్టారు. నక్క ఉత్సాహంగా చెరకుగడల్ని కరకరా నములుతూ తినసాగింది. ఒంటె నింపాదిగా చెరకుగడల్ని నమలసాగింది.

నక్క కడుపు నిండగానే "ఏం బావా! తినడం ఇంకా పూర్తి కాలేదా?" అంది గట్టిగా తేన్చుతూ.

"నాది నీలా చిన్న పొట్ట కాదు కదా! అంతే కాదు, నీలా తొందరపడను. నేను ఏదైనా నింపాదిగానే చేస్తాను" అంది ఒంటె.

"అయ్యో బావా! చెప్పడం మరిచాను. నాకు తిన్న వెంటనే ఊళ వేయడం అలవాటు" అంది నక్క.

"ఆగాగు! ఊళ వేయకు. అది విని ఎవరైనా వచ్చారంటే మన పని గోవిందా!" అంది ఒంటె కంగారుగా.

అంతలో నక్క ఊళ వేసేసింది. ఆ శబ్దం విన్న రైతు చెరకుతోటలో ఎవరో దొంగలు పడ్డారనుకున్నాడు. కర్ర తీసుకుని పరుగు పరుగున వచ్చాడు. అతడ్ని చూడగానే నక్క పిక్క బలం చూపించింది. అయితే ఒంటె నక్కలా పరుగెత్తలేక రైతు చేతికి చిక్కింది. రైతు ఒంటెను ఎడాపెడా బాదాడు. అయితే ఎలాగోలా తప్పించుకుని నది ఒడ్డుకు వచ్చింది. అప్పటికే నక్క అక్కడికి చేరుకుంది.

ఒంటెను చూడగానే "ఏం బావా! దెబ్బలు బాగా తగిలాయా?" నవ్వుతూ వెటకారంగా అడిగింది నక్క.

ఒంటెకు పుండుమీద కారం రాసినట్టయింది. అయినా ఏమీ మాట్లాడలేదు. నక్క చప్పన ఒంటె వీపు మీదకి ఎక్కి కూర్చుంది. ఒంటె అడుగులో అడుగు వేస్తూ నది మధ్యలోకి వచ్చి ఆగింది.

"అదేంటి బావా! నది మధ్యలో ఆగావు? పద పద... తొందరగా పద" అంది.

"తొందరేం ఉంది. అన్నట్టు చెప్పడం మరిచాను. ఏదైనా తిన్న తర్వాత నాకు నదిలో మునగడం అలవాటు" అంది.

"బావా! మునగొద్దు" అంది నక్క కంగారుగా.

అదేం వినిపించుకోకుండా ఒంటె నీళ్లలో బుడుంగున మునిగింది.

నక్క నీళ్లలో మునిగి చనిపోయింది.

ఒంటె మెల్లగా నీళ్లలో నుండి లేచి ఒళ్లు విదిలించింది. "అడవికి పోదాం... ఆలిని చూద్దాం ఛలో ఛలో" అంటూ పాట పాడుకుంటూ అడవిలోకి నడిచింది.

- రంగనాథ రామచంద్రరావు

రాజ కుటీరం!

ఆయన ఒకనాటి కేంద్ర మంత్రివర్యులు. బయటికెళ్లాలంటే చాలు ఏసీ కార్లూ, విమానాలూ, గన్‌మేన్లూ సిద్ధం. అల్పాహార, భోజన సమయమైతే చాలు! రకరకాల శాకాలతో మెనూ రెడీ. ఇంటి నిండా నౌకర్లూ, చాకర్లూ... వాహ్! ఓ వెలుగు వెలిగార్లే. దేశంలో ఆయనకున్న అనేకానేక ఇళ్లలో ఇదొకటి. తమిళనాడులో వుంది. ఎన్ని వందల ఎకరాల్లో కట్టుకున్నారో తెలీదుగానీ... చుట్టూ పచ్చపచ్చటి వృక్షాలు. మధ్యలో అద్దాల మేడ. ఏ గదిలోంచి చూచినా ప్రకృతి పరవశింపచేస్తుంది. ప్రతి గదిలోనూ మెత్తమెత్తని సోఫాలు, కుర్చీలు. ముట్టుకుంటే మాసిపోయే మంచాలు. కూర్చుంటే అణిగిపోయే కుషన్ కుర్చీలు... ఏమని వర్ణించాలి? విలాస వంతమైన హోమ్ థియేటర్, బెడ్ రూమ్, బాత్‌రూమ్...ఆ ఇంట్లో ప్రతి అంగుళం రాజావారి వైభోగానికి ప్రతిబింబమే. కాకపోతే పాపం వీటన్నిటినీ అనుభవించే భాగ్యానికే ఇటీవల వారు దూరమయ్యారు. మరి 2జీ పాపం వదులుతుందా! నిను వీడని నీడను నేనే అని వెంటాడదూ!